VISALAANDHRA • VIJAYAWADA • Phone No 376

700112

DEPT OF PUBLICITY & PUBLIC RELATIONS, GOVT OF ANDHRA PRADESH

4 పేజీలు ఒక అణా రిజిష్టర్డు నెం A 193

విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ: శనివారం జనవరి 5, 1957 ★ సంచిక 262

★ అవి కాంతి గలవి ★ అవి మన్నిక గలవి ★ అవి పోడిమి గలవి

GUARANTEED STAINLESS STEEL 18/8

కీ బ్రాండ్

స్టెయిన్‌లెస్ ఉక్కు పాత్రలు

తయారు చేయువారు

చిమన్‌లాల్ చగన్‌లాల్

81, కవ్‌సాజీ పాటేల్ స్ట్రీట్ బొంబాయి 2

భారతదేశంలో లామాల పర్యటన పొడిగింపు

న్యూఢిల్లీ, జనవరి 4

ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్న దలైలామా, పంచన్ లామాలు మిందట అనుకొన్న దానికన్నా అదనంగా మరొక వారిపాటు రోజులపాటు భారతదేశంలో పర్యటిస్తారని తెలుస్తోంది

భారతదేశ సర్వతోముఖాభివృద్ధికి కమ్యూనిస్టుపార్టీ పథకం

ప్రభుత్వ రంగంలో భారీ కీలక పరిశ్రమలుండాలని, భూకమతాలకు గరిష్ట పరిమితి పెట్టాలని సూచన

జాతీయ ప్రయోజనాలకు తగినట్లు ద్వితీయ పంచవర్షప్రణాళికను సవరించాలని ప్రతిపాదన

భారత కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళిక వివరాలు

న్యూఢిల్లీ జనవరి 3

భారీ, కీలక పరిశ్రమలను ప్రభుత్వ రంగంలో అభివృద్ధి చేయాలని, లాభాలపై పరిమితి పెట్టాలని, అదనపు లాభాలను జాతీయనిధిగా ప్రోగుచేసి, జాతీయ అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో దానిని ఖర్చుపెట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో ప్రతిపాదించింది

కుటుంబకమతానికి మూడురెట్లు భూమి కమతాలకు గరిష్టపరిమితిగా నిర్ణయించాలని, అదనపు భూమిని వ్యవసాయ కూలీలకు, రైతులకు ఉచితంగా పంచిపెట్టాలని ప్రణాళికలో సూచించారు కార్మికులకు జాతీయ కనీస వేతనాన్ని నిర్ణయించాలని, ఈ లోగా వారి వేతనాలను నాల్గవ వంతు పెంచాలని కోరారు

ప్రభుత్వ స్వాధీనంలోనున్న బంజరు భూములన్నిటినీ పేద రైతులకు, వ్యవసాయ కూలీలకు పంచిపెట్టాలన్నారు వాటిని సాగులోకి తీసుకురావడానికి ప్రభుత్వం సహాయపడాలన్నారు.

జాతీయ ప్రయోజనాలకు తగినట్లు ద్వితీయ పంచవర్ష ప్రణాళికను సవరించడానికి కమ్యూనిస్టుపార్టీ కట్టుబడి పోరాటాన్ని సాగిస్తుందన్నారు.

ప్రణాళిక లక్ష్యాలు, వాస్తవికమైనవిగా లేవని ప్రతిపాదనలు కొంతవరకు ఉపయోగకరమైనప్పటికీ, ప్రధాన ప్రతిపాదనలు ఈ లక్ష్యాల సాధనకు తోడ్పడేట్టు లేవు అని అన్నారు

10 నెల పనులతోబాటుగా భారత కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళిక నేడు పత్రికలకు విడుదల చేయబడింది

భారీ కీలక పరిశ్రమలను ప్రభుత్వ రంగంలో అభివృద్ధి చేయాలని, వాటికి ప్రాధాన్య మివ్వాలని ప్రణాళికలో సూచించారు పరిశ్రమలను పెట్టే బప్పుడు ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు

"భారీ కీలక పరిశ్రమల అభివృద్ధి జరిగేలోగా, ప్రస్తుత పరిశ్రమల స్థోమతును పూర్తిగా ఉపయోగించడం ద్వారా, చిన్నతరహా, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా దినసుకు సరుకుల అవసరాన్ని తీర్చాలి

"ఈనాడు మనకేశం వున్న స్థితిలో కేవలం అభివృద్ధికి కేవళ క్షుద్రమైన భారతీయ పెట్టుబడిదారులు బాగా తోడ్పడగలరని కమ్యూనిస్టుపార్టీ గుర్తిస్తోంది దీనికి పోటీలేకుండా భారత పరిశ్రమలను రక్షించాలని, పెట్టుబడిదారుల న్యాయమైన హక్కులకు హామీ ఇవ్వాలని జాతీయ పునర్నిర్మాణ పథకం అమలుకు వారి క్రియాశీల సహకారాన్ని సంపాదించాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతుంది"

పంచవర్ష ప్రణాళిక

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను గురించి ప్రస్తావిస్తూ, కేంద్ర ఆర్థిక వ్యవస్థలోని కీలకరంగాలలో బ్రిటిష్ పెట్టుబడిదారుల శక్తివంతమైన స్థానాన్ని తొలగించడానికి, ఈ ప్రణాళిక చర్యలు మూలించలేదన్నది ప్రభుత్వ రంగం విస్తరణకు చేసిన ప్రతిపాదనలు అంతమాత్రంగానూ, పిరికిగానూ చేసినట్లున్నాయి లేదా పెట్టుబడి దారులకు పెద్దఎత్తున పోటీయ్యాలి చేశారు ఇందువల్ల మన పారిశ్రామిక జీవితంపై ప్రయోజనకరం ఇకముందట కూడా ప్రాబల్యం వహిస్తుంది

భారీ, యంత్రసిద్ధాంత పరిశ్రమలకు జరిగిన కేటాయింపు చాలా స్వల్పంగానుంది పెద్ద తరహా వినియోగ పరిశ్రమలకు పెద్ద ఎత్తున కేటాయింపులు జరిగాయి ఈ కేటాయింపులలో అధికభాగం రేమండ్ లైనేమన్‌కు, నిరుద్యోగ సమస్యను క్లిష్టం చేయడానికి తోడ్పడుతుంది ప్రస్తుత పరిశ్రమలను బాగా ఉపయోగించుకోవడం ద్వారా, అసంఖ్యాక ప్రజలకు జీవనాధారంగావున్న చిన్న కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయడం ద్వారా, వినియోగ సరుకుల అవసరాలను తీర్చాలని ప్రణాళిక చట్రంలో పొందుపరచిన అంశం, కదలికేసుకు బడింది.

"కీలకమైన భూసంస్కరణల్ని ప్రభుత్వ వైఖరి, భూస్వామ్యవర్గాల పలుకుబడికి ప్రబలంగా లొంగివుంది దున్నే వానికే భూమి చెందాలనే నినాదాన్ని 1949 లోనే కాంగ్రెసు వ్యవసాయ సంస్కరణల సంఘం ఆమోదించినప్పటికీ, ప్రణాళిక రచయితలు దీన్ని దృష్టిలో పెట్టుకోలేదు

"అందుచేత ముఖ్యమైన విషయాలలో, ప్రణాళికను తీవ్రంగా మార్చకపోయినట్లయితే, దాని ప్రకటిత లక్ష్యాలు సాధించేందుకు ప్రయోజనకారి అయిన సూచనలను అనుసరించాలని కమ్యూనిస్టులు కోరుతారు ఈ ప్రతిపాదనలను భగ్నపర్చడానికి స్వప్రయోజనపరులు ప్రభుత్వానికారులు బ్యూరాక్రట్లు చేసే ప్రయత్నాలను నిరోధిస్తారు

బ్రిటిష్ పెట్టుబడి ప్రాబల్యం

"మన ఆర్థిక జీవనంలోని ముఖ్య రంగాలపై బ్రిటిష్ పెట్టుబడి ప్రాబ

(మిగతా 3 వ పేజీలో)

గుంటూరు రైస్‌మిల్లు కార్మికుల సత్యాగ్రహం

కార్మికుల కోర్కెలను బలపరుస్తూ మూడువేలమంది ప్రదర్శన

(విశాలాంధ్ర విలేఖరి)

గుంటూరు, జనవరి 3

గుంటూరు రైస్‌మిల్ కార్మికుల పోరాట సందర్భంలో నేడిక్కడ ట్రేడ్‌యూనియన్ నాయకుల నాయకత్వాన 30 మంది కార్మికులు సత్యాగ్రహం జరిపారు. వారి వెంట మూడు వేలమంది కార్మికులు ప్రదర్శన చేశారు.

జిన్నాటవర్ వద్దనుండి బయలుదేరిన ఈ సత్యాగ్రహులు దళం వెంట మూడువేలమంది ప్రజలున్నారు దళానికి ప్రజా కోర్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు, రైస్‌మిల్లు కార్మికసంఘ కార్యదర్శి అయిన శ్రీ కనకత్తి నాగయ్య, పట్టణ ప్రజా సోషలిస్టుపార్టీ నాయకులైన శ్రీ కట్టా నరసింహారావుగార్లు నాయకత్వం వహించారు సత్యాగ్రహులకు వివిధ కార్మికసంఘాల తరఫున పూలమాలలు వేశారు ఊరేగింపు పాడు గుడారాలు చల్లుతూనే ఉన్నారు సత్యాగ్రహ దళం 144 సెక్షన్ ధిక్కరించుతూ కొత్తపేట ప్రాంతంలోకి నడిచింది అరుణాచల తిరిగి జిన్నాటవర్ వద్దకు చేరి మధ్యాహ్న సభ గ్రంథాలయ ఆవరణకు చేరుకొంది అటుపిమ్మట జరిగిన బహిరంగసభలో దళాయకుడు కిద్దరూ కార్మికులకోర్కెలను బలపరుస్తూ ప్రసంగించారు.

రైసుమిల్లులను యజమానులు అక్రమంగా మూసివేసి పట్టణ ప్రజలందరికీ విద్యుత్ లేకుండా చేస్తున్నందుకు నిరసించారు వెంటనే మిల్లులను తెరచి పాత పద్ధతి పైనే నడిపించాలని కోరారు ప్రభుత్వం కోర్కెలు గుర్తించకపోగా యజమానులు పోలీసులతో పని చేయించుటకు అనువుగా 144 సెక్షన్ విధించిందని నిరసించారు

ఈ సత్యాగ్రహాన్ని ముందుగా నోటీసు యివ్వక జరిపారు

అమెరికా కాంగ్రెసు సమావేశం

వాషింగ్టన్, జనవరి 3

మధ్యప్రాచ్యపరిస్థితిపై అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ సందేశాన్ని వినడం కోసం అమెరికా కాంగ్రెసు ఉభయ సభల సమావేశం శనివారంనాడు జరుగుతుంది

అహ్మదాబాద్‌లో హర్తాళ్

మహాగుజరాత్ జనతాపరిషత్తు కార్యకర్తల అరెస్టుకు అసమ్మతిగా

అహమ్మదాబాద్, జనవరి 4

నేడు తెల్లవారగట్ల పోలీసులు 19 మంది మహాగుజరాత్ జనతా పరిషత్తు కార్యకర్తలను అరెస్టు చేసినందుకు అసమ్మతిగా అహమ్మదాబాద్‌లోని పాఠశాలల్లోనూ, కళాశాలల్లోనూ వేలకొలదిమంది విద్యార్థులు హర్తాళ్ చేశారు.

హర్తాళ్ చేయకపోవడం పరిషత్తు చేసిన విజ్ఞప్తిని అనుసరించి రాజధానిలోని దుకాణాలు చాలవరకు బందు అయినాయి

ఉదయంనుంచీ విద్యార్థులు హర్తాళ్ కోసం తీవ్రంగా ప్రచారం చేశారు చిన్న చిన్న గుంపులుగా చేరి పోలీసుల అరెస్టు చేసినవారిని విడుదలచేయాలంటూ నినాదాలతో ఊరేగింపులు జరిపారు

నగరంలోని ప్రధానమయిన గాంధీ, తిలక్ రోడ్లమీద బస్సులపైన్లకోసేస్తారనే భయంతో మునిసిపల్ బస్సులను నిలిపివేశారు

అయితే నగరంలోని బస్టులమిల్లులు పనిచేస్తూనే వున్నాయి

నగరంఅంతటా సాయుధపోలీసులు గస్తీ తిరుగుతున్నారు

గడచిన డిసెంబరు 14-18 తేదీలలో అహమ్మదాబాద్‌లో అల్లర్లు జరగనప్పుడు ప్రజారక్షణచట్టం క్రింద ఈ అరెస్టులు చేశారు అందరినీ ఎరవాడా జైలుకు తీసుకుపోయారు

ఈ అరెస్టులను ఖండిస్తూ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ దినకర మెహతా ఇల్లా ప్రకటిస్తున్నారు

"జనవరి ఎన్నికల ముందు యీ అరెస్టులు చేయడంచూస్తే బొంబాయి రాష్ట్ర పునర్నిర్మాణం గురించి గుజరాత్ ప్రజల తెలిపే అభిప్రాయాన్ని అణచివేయడానికై కాంగ్రెసు సన్నద్ధమైనట్లు తోస్తోంది ప్రభుత్వం రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నా ప్రజలు తొందర పడకుండా ఐక్యతను విస్మరించకుండా మన ఆదర్శం మీద పూర్తి విశ్వాసంతో ఉద్యమాన్ని సాగించండి"

బొంబాయినుంచి పార్లమెంటుకు పోటీ

శ్రీ డాంగే అభ్యర్థిత్వానికి ప్ర సో. పార్టీ ప్రాతికూల్యం

బొంబాయి, జనవరి 3

బొంబాయినగర పార్లమెంటరీ నియోజక వర్గాలలో ఎవరక్కడ పోటీ చేయాలనే సమస్యపై సంయుక్త మహారాష్ట్ర సమితిలో కొన్ని విభేదాలు వచ్చాయి

ఇటీవలే కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎస్ ఎ డాంగే పోటీ చేసిన నియోజకవర్గంలో ఆయనకు బదులు ఈ పారి ప్రజా సోషలిస్టుపార్టీ శ్రీ ఎం వి దాండేకరు నిలబెట్టాలని పట్టుబట్టింది కమ్యూనిస్టు పార్టీ దీనికి అంగీకరించనందున, ఇక మీదట నగర నియోజకవర్గాల వేటాయింపుపై సమితి లో జరిగే చర్చలలో పాల్గొనబోమని, ప్రజా సోషలిస్టుపార్టీ ప్రకటించింది

కేంద్ర బొంబాయి పార్లమెంటరీ నియోజకవర్గంలో ఎవరు పోటీ చేయాలనే విషయాన్ని సమగ్ర తీర్పుకు సంపాలని ప్రజాసోషలిస్టుపార్టీ సూచించింది కాని సంయుక్త మహారాష్ట్ర సమితివారి ఎన్నికల సంఘం ఇందుకు అంగీకరించలేదు ఇది చాలా అక్రమమంటూ బొంబాయి ప్రజా సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ దండవతే ప్రకటించారు

రేడియోలో ఎన్నికల ప్రణాళిక ప్రసారం

కమ్యూనిస్టుపార్టీ తిరస్కృతి

న్యూఢిల్లీ, జనవరి 3

తమ ఎన్నికల ప్రణాళిక సమగ్రంగా 10 నిమిషాలపాటు, రేడియోలో ప్రసారం చేయడానికి ప్రభుత్వంచేసిన ప్రతిపాదనను కమ్యూనిస్టు పార్టీ అంగీకరించబోదని పార్టీ కార్యదర్శి శ్రీ అజయఘోష్ తెలియజేశారు

"ఇది ఒట్టి తిరస్కారమని, రాజకీయ పార్టీలకు అవమానకరమని మా అభిప్రాయం"అని ఆయన అన్నారు

ప్రధాన రాజకీయపార్టీలకు తమ పూర్తి ఎన్నికల ప్రణాళికను, క్లుప్తంగా ఉపన్యాసాలను ప్రసారం చేయడానికి ప్రభుత్వం అవకాశాలు ఇచ్చి వుండవచ్చు నన్నారు ఇది జరగవందున, ప్రభుత్వ ప్రతిపాదనను కామ్ అంగీకరించబోమన్నారు

ఆదాయాల పరిమితికి శ్రీ నెహ్రూ నిరాకరణ

ఎన్నికల ప్రణాళికపై విషయనిర్ణయ సభలో చర్చకు ప్రధానమంత్రి జవాబు

లక్ష్మీబాయి నగర్, జనవరి 4

ఆదాయాలకు పరిమితిని నిర్ణయించాలన్న ప్రతిపాదనను ప్రధాని నెహ్రూ నేడు కాంగ్రెసు విషయ నిర్ణయ సభలో ప్రసంగిస్తూ నిరాకరించారు ప్రతి ఒక్క పౌరుడికీ కనీస జీవనప్రమాణం ఏర్పడేటట్లు కృషిచేయడమే ప్రధానమన్నారు.

ఎన్నికల ప్రణాళికపై విషయ నిర్ణయసభలో జరిగిన చర్చకు నేడు శ్రీ నెహ్రూ సమాధానం చెప్పారు

శాంతియుత, ప్రజాతంత్ర పద్ధతుల ద్వారా భారతదేశంలో సోషలిజాన్ని స్థాపించడానికి కాంగ్రెసు దృఢనిశ్చయం చేసుకొన్నదని శ్రీ నెహ్రూ స్పష్టం చేశారు సోషలిజంలో అనేక రకాలున్నాయనీ, ఉన్నతస్థాయిలో పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన దేశాల్లో స్థాపించే సోషలిజానికీ భారతదేశం లాంటి వ్యాకపాయిక దేశాల్లో స్థాపించవలసిన సోషలిజానికీ కొంత తేడా వుంటు దన్నారు

"సోషలిస్టుసమాజాన్ని స్థాపించడం చాల కష్టమైన సమస్య అయినా దాన్ని సాధించేందుకు నిశ్చయంతో కృషిచేస్తాం కష్ట మనుకొన్న అనేక విషయాలను మనం కరతలంలో సాధించగలిగాం అలాగే ఈ లక్ష్యాన్నికూడా సాధించుకోగలం"

సోషలిజాన్ని కాంగ్రెసువర్కింగ్ కమిటీ సరిగా నిర్వచించలేదన్న విమర్శనకు ప్రధాని నెహ్రూ సమాధానం చెప్తూ యిలా అన్నారు

"మన లక్ష్యం పట్టు విడుపులేని పద్ధతిలో వుండరాదని ఒకవైపున మనం అనుకొంటూనే వుంటున్నాం అలాంటప్పుడు సోషలిజాన్ని ఖచ్చితంగా, మార్చకుండ అవకాశాలేనిదిగా నన్ను నిర్వచించమని ఎందుకోరుతున్నారో నాకు అర్థంకావడంలేదు"

ఆదాయాలకు పరిమితి ఏర్పరచాలన్న కొందరి సూచనను శ్రీ నెహ్రూ తిరస్కరించారు అందరికీ కనీస జీవన ప్రమాణాన్ని సాధించే విషయంలోనే మనం కేంద్రీకరించాలన్నారు

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను పంచవర్ష ప్రణాళికలో ఉదహరించబడిన లక్ష్యాలతో కలిపి చదవమని శ్రీ నెహ్రూ కాంగ్రెసువాదులకు విజ్ఞప్తి చేశారు పద్నా అయితే డ్డలలోనూ పంచవర్ష ప్రణాళికలో ఉన్న లక్ష్యాన్ని నెరవేర్చగలిగితే గొప్ప విజయాన్ని సాధించినట్లేనని మనం భావించవచ్చునని ఆయన అన్నారు ఈ విజయం తరువాత విజయాలకు సోపానం కాగలదన్నారు

ఆంధ్రనుంచి సోషలిస్టుల పోటీ

5 పార్లమెంటు స్థానాలకు, 17 శాసనసభ స్థానాలకు

హైదరాబాద్, జనవరి 4

సోషలిస్టు పార్టీ ఆంధ్రనుంచి 17 శాసనసభ స్థానాలకు, 5 పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తుందని నేడిక్కడ ఆ పార్టీవారు పత్రికా గోష్ఠిలో తెలియజేశారు

పార్లమెంటు సీట్లలో మూడు శ్రీకాకుళం, విశాఖజిల్లాలలో, ఒకటి కరీంనగర్‌లో, మరొకటి నిజామాబాద్‌లో పోటీచేస్తాయి

ఏ పార్టీతోనూ ఎన్నికలకర్థబాట్లు పనికిరావని అఖిలభారత సోషలిస్టు పార్టీ ప్రకటించింది సోషలిస్టు పార్టీ పోటీ చేయని చోట్ల ఎవ్వరికీ ఓటుచేయవద్దని పార్టీ సభ్యులకు సలహా ఇస్తామన్నారు

అయితే, దీనికి కొంత మినహాయింపు వుందని, ఏ పార్టీ వారైనా సరే సోషలిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళికను బలపర్చితే, వారికి ఓటు ఇవ్వవచ్చునని నేడిక్కడ పార్టీ ప్రతినిధి చెప్పారు

కమ్యూనిస్టు పార్టీ మీ ఎన్నికల ప్రణాళికను బలపర్చితే వారికికూడా వోట్లు వేయమంటారా అని అడగ్గా "అది మరీమంచిది" అని ఆయన అన్నారు.

నేడు పత్రికావిలేఖరుల స్వతంత్రులను నిపుణులైన వారినికూడా బలపరుస్తామన్నారు (వి వి)

సోవియట్‌చే భారతీయ పొగాకు కొనుగోలు

అంతర్జాతీయ మార్కెటు ధరకు కొంటుందని ప్రకటన

హైదరాబాద్, జనవరి 4

అంతర్జాతీయ మార్కెట్‌లోవున్న ధరలకు ఇండియానుంచి సోవియట్ యూనియన్ పొగాకు కొనడానికి అంగీకరించిందని, వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు నేడు పత్రికా విలేఖరులకు చెప్పారు

ఢిల్లీలో ఇటీవల జరిగిన వ్యవసాయ మంత్రుల సమావేశంలో కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ పంజాబ్‌రావు దేశముఖ్ ఈ విషయం తెలియజేశారన్నారు. ఇలా కొనుగోలు చేసేటపుడు సహకార సంఘాలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుందన్నారు దీనితో సమస్య చాలవరకు పరిష్కారమైనట్లేనన్నారు

కొన్ని సరుకుల ధరలను నిలబెట్టాలనే విషయంలో కూడా వ్యవసాయ మంత్రుల సమావేశం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సులు చేసిందన్నారు (వి వి)

నవభారతంలో పంచాయితీల ప్రముఖ పాత్ర

ప్రధాని నెహ్రూ ఉద్బోధ

లక్ష్మీబాయినగర్, జనవరి 3

భారతదేశంలో నూతన సోషలిస్టు సమాజాన్ని నిర్మించడంలో గ్రామీణ ప్రజల ప్రముఖ పాత్ర నిర్వహించేటట్లు గ్రామ పంచాయితీలద్వారా కృషి చేయాలని ప్రధాని నెహ్రూ ఉద్బోధించారు.

ఇక్కడ జరుగుతున్న మధ్యప్రదేశ్ పంచాయితీ సమ్మేళనసభలో ప్రసంగిస్తూ చివరకు భారతదేశ పురోభివృద్ధికి ప్రధానబాధ్యుల గ్రామపంచాయితీ దాకులే కాగలరనే తన విశ్వాసాన్ని వెలిబుచ్చారు

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో యిలా అన్నారు

నిజానికి పంచాయితీదాకులే ప్రజానాయకులు వారు తమ ప్రాంతాల్లో పాఠశాలలున్నండి వస్త్రాన్న కుల, మత ప్రాంతీయ తత్వాలకు స్వస్తిచెప్పి మన గ్రామీణ ఆర్థిక పునరుజ్జీవనానికి కృషి చేయాలి

బ్రిటిష్‌వాళ్లంతో మన కుటీర పరిశ్రమలు క్రమేణా క్షీణి చిపోవడం వలనే మనగ్రామాలు దారిద్ర్యానికి నిలయాలయి గ్రామీణులకు ఇతర వృత్తులన్నీ పోవడంవలన ఇంకా కేవలం భూమిమీదనే ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడింది అందువల్లనే భూమిపై వొత్తిడి హెచ్చయినది పరభారతములో కుటీరపరిశ్రమలకు, చేతివృత్తులకు ప్రోత్సాహం యివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించింది

గ్రామీణులు తాము పనిచేసే గ్రామానికీ, పనిచేసే రాష్ట్రానికీ చెందిన వారమనుకోకుండా తాము భారతీయులమని భావించేటట్లు పంచాయితీ దాకులు చేయాలని ప్రధాని నెహ్రూ ఉద్బోధించారు

ప్రతి ఒక్క పంచాయితీ కార్యాలయంలోనూ భారతదేశం పటం వుంచాలని కోరారు ఆ పటాన్ని చూసినప్పుడైనా గ్రామీణులు తాము భారతీయులమని భావించడానికి, యావత్భారత దృష్టిని అలవరచుకోడానికి వీలుకలుగు దన్నారు

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో స్త్రీల అభివృద్ధిని గురించి కూడా నొక్కి చెప్పారు స్త్రీలు వెనుకబడి వున్నంతవరకూ, వారు బయటి ప్రపంచానికి దూరంగా వున్నంతవరకూ ఏకేశమూ పురోభివృద్ధి చెందజేదని ఆయన చెప్పారు పురుషులతోబాటు స్త్రీలు కూడా ఆర్థిక, సాంఘిక రంగాల్లో సమానమైన బాధ్యతలను నిర్వహించాలని కోరారు

కొరియా సమస్యపై ఐరాస చర్చలు

ఉత్తర కొరియా బహిష్కరణకు తీర్మానం

న్యూయార్క్, జనవరి 3

కొరియాను ఏకకేశంగా చేయడం గురించి ఐరాస చర్చలకు వస్తుడు ఉత్తర, దక్షిణ కొరియాల ప్రతినిధులు రావడానికి అనుమతించాలంటూ భారత ప్రతినిధి తెచ్చిన ప్రతిపాదనను ఐరాస రాజకీయ సమితి నిరాకరించింది

ఆ చర్చలకు దక్షిణ కొరియా ప్రతినిధి రానివ్వాలని అమెరికా తెచ్చిన తీర్మానానికి సవరణగా ఉత్తర కొరియా ప్రతినిధినికూడా రానివ్వాలని ఇండియా ప్రతిపాదించింది ఈ సవరణకు 20 మంది అనుకూలించగా, 11 మంది తటస్థులు, 40 మంది వ్యతిరేకులు

తీర్మానం అమెరికా తీర్మానం 51 వోట్లతో నెగ్గింది పన్నెండు మంది తటస్థులు

ఇండియా సవరణకు బెల్జియం, సోషలిస్టుదేశాలూ బలపరిచాయి

శ్రీ మీనన్ ఈవిధంగా అన్నారు

"మన వుద్దేశం కొరియాను బహిష్కరించడమేగాని, ఉత్తర దక్షిణ కొరియాలమధ్య జ్వాలలు రగ్గుచేయడం కాదు

"కొరియా ఒక్కటే వున్నదనీ, కొరియాలో వున్న దొకే ప్రభుత్వమనీ అనకోవద్దు"

సోషలిస్టుదేశాల ప్రతినిధులు ప్రసంగిస్తూ, దక్షిణకొరియా ప్రభుత్వం కొరియాకు తమకు ప్రాతినిధ్యం వహించదన్నారు

బ్రిటిష్ ప్రతినిధి ఇండియా సవరణను వ్యతిరేకించాడు. ఐరాస రెండు ఉత్తరకొరియా మర్యాద చూపలేదని ఆయన అన్నారు

ఉత్తర కొరియాను దురాక్రమణదారుగా ప్రకటించిన విషయాన్ని మరవకూడదని అమెరికా ప్రతినిధి నోలాండ్ హెచ్చరించాడు

సాయుజ్ మరమ్మతుకైకోటి రూపాయల రుణం

సభ్యులకు ఐరాస విజ్ఞప్తి

న్యూయార్క్, జనవరి 3

నూయెజ్ కాలువలో అడ్డగోతాలను తొలగించడం కోసం 1 కోటి డాలర్ల సొమ్ము మందు అప్పుగా ఇవ్వవలసిందని సభ్యత్వం వున్న దేశాలకు ఐరాస విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.

కాథాలికంగా 50 లక్షల డాలర్ల రుణం ఇవ్వడానికి అమెరికా సంసిద్ధత తెలిపినట్లు కూడా తెలుస్తోంది

1957 జనవరి 5 శనివారం
శ్రీ దుర్ముఖినామ సంవత్సరం
పుష్య శుద్ధ
చవితి సా 8-37
ధనిష్ట వ 10-0

విశాలాంధ్ర

శనివారం 5 1 57

ధరలు - జీతాలు

జీవితావసరవస్తువుల ధరలు రోజురోజుకు పెరగటంతో, కార్మికుల, చిన్నతరగతి ఉద్యోగుల జీవిత పరిస్థితులు దుర్భరమౌతున్నాయి కనుకనే ధరల పెరుగుదల కనుగుణ్యంగా జీతాలను కూడా పెంచాలని కార్మిక సంఘాలు చిన్న తరగతి ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు.

మరొక పేకమిషన్‌ను నియమించవలెనని, కరువుభత్యాన్ని పెంచవలెనని, కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఎంతోకాలంగా చేస్తున్న ఆందోళనను ప్రభుత్వం పెడచెవిన బెట్టింది ఈ వైఖరికి నిరసనగా, భారత దేశమంతా కేంద్ర ప్రభుత్వశాఖలలో పని చేసే ఉద్యోగులు జనవరి 2 వ తేదీన తమ జీతాలు తీసుకో నిరాకరించారు.

కార్మికుల, తక్కువ తరగతి ఉద్యోగుల జీతాలను వెంటనే నూటికి 25 వంతులు పెంచాలని జీవితావసర వస్తువుల ధరలను కంట్రోలుచేయడానికి ప్రభుత్వం శక్తివంతమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కార్మిక నాయకులు శ్రీ మక్దూం మొహియుద్దీన్, శ్రీ కె యల్ నరసింహారావుగారలు ఒక ప్రకటన చేశారు ఆంధ్ర దేశంలోని పెక్కు కార్మికసంఘాలు కూడా అదేవిధంగా తీర్మానాలు చేశాయి

1948 లో పోల్చిచూస్తే, హైద్రాబాద్‌నగరంలో జీవన వ్యయసూచి, నూటికి 70 నుంచి 80 వంతుల వరకు పెరిగినట్లు లెక్కలు తెలియజేస్తున్నవి ఆంధ్రలోని ఇతర పారిశ్రామిక నగరాలలో కూడా జీవనవ్యయ సూచి పెరిగింది విజయవాడ మార్కెటు రేట్ల ననుసరించి ధాన్యం ధరలలో తిగుదలలేక పోగా, పెరుగుదల అదేవిధంగా ఉంది. కొత్తధాన్యం మార్కెటులోకి రావటంతో ధాన్యం ధరలు వాటంతటవే తగ్గుతాయని ఆంధ్ర మంత్రులు లోగడ ప్రకటనలు చేశారు కాని వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా వున్నాయని నేడు స్పష్టమౌతున్నది

ప్రభుత్వం అటు జీవితావసర వస్తువుల ధరలను కంట్రోలు చేయటంలేదు, ధరల పెరుగుదల కనుగుణ్యంగా జీతాలను పెంచడానికి నిరాకరిస్తున్నది పేద ప్రజానీకంపట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న ఈనిర్లక్ష్య వైఖరిని ప్రతి ఒక్కరూ నిరసించి తీరుతారు

ప్రణాళికా బద్ధ ఆర్థిక విధానాన్ని గురించి, కాంగ్రెసు మంత్రులు, నాయకులు ప్రసంగాలు చేస్తున్నారు ధాన్యం వ్యాపారంలో ప్రవేశస్తాం సుమా అని ఒక రిద్దరు కేంద్ర మంత్రులు, వ్యాపారస్తులను బెదిరిస్తూఇదివరకు ప్రకటనలుచేశారు. విదేశాలనుండి పెద్ద ఎత్తున గోధుమలను, ధాన్యాన్ని దిగుమతి చేస్తున్నాం కనుక, ధరలు వాటంతటవే తగ్గుతాయని ప్రజలను ఊరడించ జూస్తున్నారు

కాని ఇట్టి ప్రకటనల వలన పరిస్థితి ఏ మాత్రమూ చక్కబడదు ప్రజలకు చౌకగా ఆహార పదార్థాలను సప్లైయిచేసే బాధ్యతను ప్రభుత్వం స్వీకరించాలి నిల్వ వ్యాపారస్తులవద్ద, భూస్వాముల వద్ద ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, పేద ప్రజానీకానికి చౌక డిపోల ద్వారా అందించే ఏర్పాటు చేయాలి కార్మికుల, చిన్న తరగతి ఉద్యోగుల జీతాలను వెంటనే నూటికి 25 వంతుల వరకు పెంచాలి ఈ రెండు పనులకు ప్రభుత్వం వెంటనే పూనుకునేటట్లుగా ప్రజాస్వామ్య వాదులందరూ తీవ్రాందోళన చేయవలసి ఉంటుంది.

భారతదేశ సాంప్రదాయాలకు అణుగుణ్యమైన సోషలిజం

కాంగ్రెసు లక్ష్యంపై విషయనిర్ణయసభలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ వివరణ

లక్ష్మీబాయి నగర్, జనవరి 3

భారతదేశంలో స్థాపించబోయే సోషలిజం భారతీయ సాంప్రదాయాన్నుండి ఉత్పన్నమైనదిగా వుండి, భారతీయ పరిస్థితులకు అనుగుణ్యమైనదిగా వుండాలని ప్రధాని నెహ్రూ నేడు కాంగ్రెస్ మహాసభ విషయనిర్ణయసభలో కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను ప్రవేశపెడుతూ అన్నారు

భారతదేశంలోని సోషలిజం ఇతర దేశాల్లో అనుసరించబడే సోషలిజానికీ, కమ్యూనిజానికీ భిన్నంగా వుండరాదన్నారు సోషలిజం శాంతియుత ప్రజాతంత్ర పద్ధతులద్వారా సాధించడమే కాంగ్రెసు ఆశయమన్నారు

నేడు విషయ నిర్ణయ సభలో కాంగ్రెసు ఎన్నికలప్రణాళికపై చర్చ జరిగింది ప్రణాళికను సభ ఆమోదంతోనూ ప్రధాని నెహ్రూగారు ప్రవేశపెట్టగా, దానిని బలపరుస్తూ కేంద్రమంత్రి పండిత పంత్ ప్రసంగించారు

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో సోషలిజాన్ని గురించి హెచ్చుగా ప్రస్తావించారు

సోషలిజాన్ని ప్రజలపై రుద్దడం పనికిరాదంటూ ఆయన హంగరీ సంఘటనను ఉదహరించి రుజువు అన్నారు

"మీరంతా హంగరీలో తేలినట్లు కాకే వుంటారు అక్కడ అనేక సంఘటనలు జరిగాయి కల్లోలమేర్పడింది ఇదంతా మనకు ఏమి తెలుపుతున్నది? పశ్చిమ పొరుగు కమ్యూనిస్టులు అధికారంలో వున్నప్పటికీ హంగరీ ప్రజలు కమ్యూనిజాన్ని అంగీకరించలేదు ఎందుకల్లనంటే హంగరీలో స్థాపించబడ్డ కమ్యూనిస్టు సోషలిజం అక్కడ పుట్టిందికాదు అది బయటి నుండి రుద్దబడింది హంగరీలో ఇటీవల జరిగిన ఘటనలు ప్రపంచానికి ఒక నూతన పాఠాలను నిచ్చాయి దానినుండి అందరం లాభపడాలి"

భారత దేశంలోని సోషలిస్టు, కమ్యూనిస్టు పోకడలు పాత సోషలిజానికి సంబంధించిన నిదానాలను పట్టుకొని వేలాడవద్దనీ, భారత భూమిలో జీవించవలసిన నూతన రకమైన సోషలిజాన్ని అర్థంచేసుకోడానికి యత్నించాలనీ శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేశారు

ఆ తరువాత ప్రధాని నెహ్రూ ఈజిప్టుపై బ్రిటిష్ ఫ్రెంచి రాజ్యాల సాయుధ దండయాత్రను గురించి ప్రస్తావించారు అక్కడ జరిగిన సంఘటన స్వభావం మారిందన్నారు అయితే దండయాత్ర నిరుపయోగమైనదనీ "ఇలాంటిది మళ్లీ ప్రపంచంలో ఎప్పుడూ జరుగకుండా చూడాలి" అన్నారు

ఎద్దుబండి మనస్తత్వంనుండి జాగ్రత్తపడాలి

భారతదేశంలో సోషలిజానికి దృఢతరమైన పునాదులు వేసే సందర్భంలో మనకుగల పరిమితులనుంచి కాలపు చారిత్రను విస్మరించరాదని అన్నారు అయితే అతి వేగవంతుల్లో ఎద్దుబండి మనస్తత్వంలో పడిపోకుండా జాగ్రత్తపడాలని హెచ్చరిక చేశారు "ఎందుకల్లనంటే ఎద్దుబండిలో ప్రయాణం చేయడానికి ఇష్టపడని వారిలో కూడా ఎద్దుబండి మన స్వత్వం యింకా కొనసాగుతూనే వున్నది అధునికతాత్రం లభింపకేసిన మహాసాధనాలద్వారా మనం అభివృద్ధిని సాధించుకోవాలి ఈ ఎద్దుబండి మన స్వత్వం చాల ప్రమాదకరమైంది దరిద్రంలో మునిగి కేలుతున్న భారత ప్రజలను అభివృద్ధిపథాన తీసుకొనిపోవడంలో అడమనకు ఎన్నో చిక్కులను తెచ్చిపెడుతుంది"

ఆ తరువాత శ్రీ నెహ్రూ కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను గురించి మాట్లాడుతూ, కాంగ్రెసు సోషలిజం, ప్రజాతంత్ర సిద్ధాంతాల ననుసరించి దేశ పురోభివృద్ధికి కృషి చేయవలసిందన్నారు

ఎన్నికలముందు ప్రతిపార్టీ తన ప్రణాళికను ప్రజలముందు వుంచడం ఒక సాంప్రదాయమంటూ, ఈ విషయంలో కాంగ్రెసుకంటే ఇతరపార్టీలు అనుకూలమైన పరిస్థితిలో వున్నాయన్నారు తాము చేరవేర్చవలసిన బాధ్యతలేకాగాలట్టి ఆపార్టీలన్నీ తమ ప్రణాళికలలో అన్నిరకాల వాగ్దానాలు చేస్తూ వుంటాయన్నారు కాంగ్రెసు బాధ్యతారహితంగా ఏమీ చెప్పేందుకు తీలేదన్నారు కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికకు మూలం పంచవర్ష ప్రణాళికన్నారు సోషలిస్టు సంస్థాన దేశాన్ని ముందుకు తీసుకొనివెళ్ళడం కాంగ్రెసు లక్ష్యమన్నారు

మన కనుగుణ్యమైన సోషలిజం

మన దేశంలోని సోషలిస్టులూ, కమ్యూనిస్టులూ, సోషలిస్టుపదజాలాన్ని గురించి తమకు తాము బంధించుకొన్నారన్నారంటూ ఇలా అన్నారు

నేటి ప్రపంచాన్ని వారు మరచిపోతున్నారు పందొమ్మిదవ శతాబ్దపు క్రితం కార్ల్ మార్క్స్ అప్పటి యూరప్ పరిస్థితులను ముఖ్యంగా బ్రిటన్ పరిస్థితులను ఆధారం చేసుకొని వ్రాశాడన్న విషయాన్ని వారు గుర్తించలేక పోతున్నారు ఆనాడు ప్రధానంవున్న అనేక విషయాలు నేటిఆధునిక ప్రపంచంలో లేకపోవు

కమ్యూనిస్టులు చాలమందిద్దారపద్ధతిలో పడ్డారు వారి పుస్తకాలు కదలిపోయాయి వారి ఎద్దుబండి చక్రం నీకు డి చెడ్డదని నీకుండి ప్రపంచంలోని కొన్ని భాగాల్లో వారు దెబ్బతిన్నారు అయితే కమ్యూనిస్టులు పాత నిదానాలను పట్టుకొనే యుండాలనుకొన్నారు

భారతీయ వాతావరణానికీ, భారతీయ పరిస్థితులకు, భారత ప్రజలకు అనుగుణ్యంగా సోషలిజం భారత దేశంలో అభివృద్ధి చెందాలి నేడు గ్రామీణ ప్రాంతంలో విప్లవాత్మకమైన మార్పులు జరుగుతున్న కమ్యూనిటీ ప్రాజెక్టులు ఇందుకు నిదర్శనం అందరూ దరిద్రులు కాకుండా సోషలిజంతో దేశంలో సోషలిజాన్ని స్థాపించడానికి కులభేదమైన మార్గాలేమీలేవు సహకారదృష్టితో అందరూ అందుకోసం కృషిచేయాలి అయితే అందుకు అనుసరించే పద్ధతులు ప్రజాతంత్రయుతమైనవిగా వుండాలి కమ్యూనిస్టు సోషలిజంలోనూ, కమ్యూనిజంలోనూ ప్రజాస్వామిక్యలేదు సోషలిజాన్ని మనదేశంలో స్థాపించడంలో మనం ప్రజాతంత్ర సంస్థానను అనుసరించాలని నా విశ్వాసం ఇందువలన అభివృద్ధిని వేగంగా సాధించలేకపోవచ్చు అయితే మన ప్రజాతంత్ర సూత్రాలను విడనాడరాదు అప్పుడే సోషలిజానికి పునాదులు మనదేశంలో గట్టిగా ఏర్పడతాయి

జయాపజయాలతో నిమిత్తంలేదట

ఆతర్వాత శ్రీ నెహ్రూ కట్చే ఎన్నికలను గురించి మాట్లాడుతూ జయాపజయాలతో నిమిత్తంలేకుండా కాంగ్రెసు సంకేతాన్ని ప్రజల్లో వ్యాపింపజేయాలని కాంగ్రెసువాదులకు విజ్ఞప్తి చేశారు

తీర్మానాన్ని పండిత పంత్ బలపరుస్తూ ఇంతవరకూ భారతదేశం సాధించినవిజయాలన్నింటికీ కాంగ్రెసే కారణమన్నారు ప్రపంచంలో మనదేశానికి సముచితమైన గౌరవ స్థానం నేడుండటానికి కూడా కాంగ్రెసు అనుసరించిన విధానాలే కారణమన్నారు

దేశంలో పాలకవర్గపార్టీకి బలమైన ప్రతిపక్షం లేకపోవడం శోచనీయమని చాలమంది అంటున్నారని, అయితే దానికి బాధ్యత కాంగ్రెసా అని పండిత పంత్ ప్రశ్నించారు దేశంలో బలమైన ప్రతిపక్షం లేదంటే దాని అర్థం ప్రజలంతా కాంగ్రెసుకే పూర్తిగా విశ్వసించుతున్నారని అర్థమని ఆయనన్నారు

తీర్మానానికి శ్రీ జాధులాల్ జెయిన్ (రాజస్థాన్) రెండు సవరణలు ప్రతిపాదించారు అందులో ఒకటి సోషలిస్టు సమాజానికి అనుగుణ్యంగా వుండే పద్ధతిలో దేశంలో దేశకాల స్థితులను మార్చాలని కోరుతుంది రెండో దానిలో గోవాతో పరిశీలకులను పంపించాలని భారత ప్రభుత్వం విదేశరాజ్య సమితిని కోరాలన్నారు

ఇంకా మరికొంతమంది సభ్యులు కూడా సవరణలను ప్రతిపాదించారు

ఈదేశ విషయ నిర్ణయ సభ ప్రారంభమయ్యేముందు పండిత ఠక్కర్, అంబేద్కర్, మవలంకర్, ఆచార్య నరేంద్రదేవ్, డాక్టర్ మేఘనాథ్‌షా, మరొక 20 మంది ప్రముఖుల మరణానికి సంతాపం తెలుపుతూ తీర్మానం చేశారు

స్టాలిన్‌పై విమర్శ అతిగా పోతూంది

సోవియట్ పత్రిక సంపాదకీయం

మాస్కో, జనవరి 2

స్టాలిన్ చేసిన పొరపాట్లను విమర్శించడంలో కొందరు అతిగా పోతున్నారనీ, దానిని సోవియట్ వ్యతిరేకత ఉపయోగించుకొంటున్నారనీ "కార్మిక మనుష్యులు" అనే సోవియట్ పత్రిక తన సంపాదకీయంలో వ్రాసింది

"స్టాలిన్ చెప్పిన సిద్ధాంత విషయాలలో సరియైనవానిని కూడా కొందరు పూర్తిగా తోసేస్తున్నారు అవిధంగా రంగు ఫిరాయించే సిద్ధాంతాలకు గట్టి సమాధానంఇవ్వాలి బూర్జువాప్రచారం సోవియట్ ప్రజల మనస్సుల్ని, ముఖ్యంగా యువకుల మనస్సుల్ని మార్చలేదనుకోవడం భ్రమ.

"ఇరవయ్యో కాంగ్రెసు చేసిన నిర్ణయాలను కొందరు బూర్జువా సిద్ధాంతాలకు సర్దుకోవడమేనని వ్యాఖ్యానిస్తున్నారు"

"మార్క్సిస్టు తాత్విక విధాన బోధనం మానాలని కూడా కొందరు చెప్పేరు కళాశాలలో సోషలిస్టు వాస్తవికత కూడదని వారించినవారు వాళ్లతో చేరారు

"వాడుకలోను భౌతికవాదాలో (అతీంద్రియ ప్రాధాన్యత) నడిపించాలని వాంఛిస్తున్నారు చిత్రకళలో ఇంప్రెషనిజం పుపయోగాన్ని కొందరు కంకిస్తున్నారు ఇంప్రెషనిస్టులు కొన్ని విజయాల్ని సాధించినవారి విధానం యథార్థానికి దూరమేనని చెప్పాలి"

'వనస్పతి సోషలిజం' నుండి జాగ్రత్తపడాలి

ఆర్థిక సమానత్వంలేని సోషలిజం వట్టి బూటకమని శ్రీ గాడ్గిల్ హెచ్చరిక

లక్ష్మీబాయినగర్, జనవరి 4

కాంగ్రెసు తన లక్ష్యంగా పెట్టుకొన్న సోషలిజాన్ని నీళ్ళు కార్చడానికి కాంగ్రెసులోని పెట్టుబడిదారులు యత్నించుతున్నారనీ, "వనస్పతి సోషలిజం" నుండి కాంగ్రెస్ పార్టీ జాగ్రత్తపడాలనీ మహారాష్ట్ర కాంగ్రెసు నాయకుడు శ్రీ యస్ వి గాడ్గిల్ విషయ నిర్ణయసభలో నేడు మాట్లాడుతూ హెచ్చరిక చేశారు

ఎన్నికల ప్రణాళికపై విషయ నిర్ణయసభలో నేడు తీరిగి చర్చ ప్రారంభమైనప్పుడు శ్రీ గాడ్గిల్ ప్రసంగిస్తూ, ప్రణాళిక సమగ్రంగా వున్నదని పరిస్థితించారు సోషలిజాన్ని లాంఛనాయక, ప్రజాతంత్ర పద్ధతుల ద్వారా సాధించుకోవడం ముఖ్యమన్నారు

ఆర్థిక సమానత్వంలేని సోషలిజం అర్థంలేనిదన్నారు ఆర్థిక సమానత్వం లేకుండా ప్రజలందరికీ సమాన అవకాశాలు గ్యారంటీ చేయబడతాయిఅని వాగ్దానం చేయడంలో కూడా అర్థం లేదని శ్రీ గాడ్గిల్ స్పష్టం చేశారు

ఆయనింకా యిలా అన్నారు

ఎన్నికల ప్రచార సందర్భంలో ప్రజలవద్దకు వెళ్ళినప్పుడు, కాంగ్రెసు పార్టీ సభ్యులు సోషలిజం అంటే ఏమిటో స్పష్టంగా తెలియజెప్పాలి సోషలిజంలో ప్రయోజనాలు పెట్టుబడులకు ప్రాధాన్యతలుండరాదు ఆర్థికాధికారంవున్న కొద్దిమంది చేతుల్లోనే రాజకీయాధికారం కూడా కేంద్రీకరించబడే ప్రమాదంవుంది ప్రభుత్వ రంగంలోని ప్రాధాన్యత వుండాలి

సోషలిజమూ, సంక్షేమరాజ్యమూ ఒకటని భావించరాదు సంక్షేమరాజ్యమనబడే అమెరికాలో పెట్టుబడిదారీ విధానం నిరాటంకంగా సాగుతోంది. సంక్షేమ రాజ్యంలో పేదలవిధానం విచ్చలవిడిగా కొనసాగకుండా కొన్ని పరిమితులను మాత్రం ఏర్పరుస్తున్నారు అంతమాత్రాన ఆరాజ్యంలో అందరికీ సమాన అవకాశాలు ఏర్పడవు

అనంతరం కాంగ్రెసు మహాసభలో సోషలిజాన్ని లక్ష్యంగా స్వీకరించిన తరువాత కాంగ్రెసుపట్ల దేశంలో చర్చకూటి వాతావరణం ఏర్పడిందనీ, ఈ అవకాశంతీసుకొని రాజకీయ, ఆర్థిక, సాంఘికరంగాల్లో ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి కృషిచేయాలనీ ఆయన కోరారు

శ్రీ కె యస్. బజాజ్ (రాజస్థాన్) మాట్లాడుతూ ఏ సంస్థనైనా జాతీయంచేసినప్పుడు దానికి తగిన నష్టపరిహారం చెల్లించాలన్నారు అలా చెల్లించని పక్షంలో అది అక్రమంగా స్వాధీనం చేసుకొన్నట్లు అవుతుందని వాదించారు

శ్రీ ఆర్ సిద్వా (బొంబాయి) గ్రామాల్లో విద్యుచ్ఛక్తి సౌకర్యాలను పెద్దఎత్తున ఏర్పాటు చేయాలన్నారు భారతదేశంలో సోషలిజం స్థాపించడంలో ఇది బాగా ఉపయోగపడగలదన్నారు

శ్రీ యస్ కె పాటిల్ (బొంబాయి) మాట్లాడుతూ కట్చే జనరల్ ఎన్నికలకు ఇంకకంటే ఉత్తమమైన ప్రణాళిక రచయిత చేయడం అసాధ్యమన్నారు

శ్రీ రుహమీర్ త్యాగి మాట్లాడుతూ ఎన్నికల ప్రణాళిక కట్చే అయిదేండ్లకు ఆచరణయోగ్యమైన కార్యక్రమాన్ని యిచ్చిందని పేర్కొన్నారు

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక

విషయనిర్ణయసభల్లో ఆమోదం

లక్ష్మీబాయినగర్, జనవరి 4

కాంగ్రెసు విషయ నిర్ణయసభ నేడు ప్రధాని నెహ్రూచే ప్రతిపాదించబడిన కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను ఆమోదించింది

వ్యవసాయకూలీల అభ్యున్నతికి తీసుకోవలసినచర్యలపైన్ శ్రీ సుబ్బారావ్ నందా ప్రతిపాదించిన అధికారసవరణ మినహా తతిమ్మా సవరణలన్నీ నిరాకరించబడినాయి మరొకొన్ని ఉపసంహరించుకోబడినాయి

ప్రణాళికలో వ్యవసాయోత్పత్తికి సంబంధించిన లక్ష్యాలపై ప్రధాని నెహ్రూ మూడించిన కొద్దిపాటి సవరణ కూడా సభవారు ఆమోదించారు

విషయ నిర్ణయసభ మరల నేటి సాయంత్రం మూడు గంటలకు సమావేశ మవుతుంది

సిరియా అధ్యక్షుడు మిస్టర్ ఎల్ కాట్లీ 7 వ తేదీన పాకిస్తాన్ కు బయలుదేరుతున్నారని అధికార రీత్యా ప్రకటించబడింది పాకిస్తాన్ లో ఆయన పదిరోజులుండి భారత దేశం వెడతారు

ఆయన భారత, పాకిస్తాన్‌ల అధ్యక్షుల ఆహ్వానంమీద అక్కడి పర్యటనకు బయలుదేరుతున్నారు

కమ్యూనిస్టుపార్టీ ప్రణాళిక

[1 వ పేజీ తరువాయి]

ల్యాన్ని ఛేదించాలని, కమ్యూనిస్టుపార్టీ కోరుతోంది గుత్తదారీ తర్గాలను అణచివేసి పెట్టాలి ప్రభుత్వ రంగాన్ని వేగంగాఅభివృద్ధిచేయాలి భూస్వామ్య విధానాన్ని నిర్మూలించాలి రైతులకు భూమి ఇవ్వాలి ఆదాయాలలో వ్యత్యాసాన్ని తగ్గించాలి నిరుద్యోగాన్ని రూపుమాపాలి ఆరోగ్య, గృహ, సాంస్కృతిక రంగాలలో వేగంగా పురోగమించాలి. ధనవంతులు పైన ఎక్కువ భారం పడేట్లు పన్నుల వ్యవస్థనుమార్చివేయాలి ప్రజాసమీకరణాన్ని సంపాదించడానికి, అన్ని స్థాయిలలో ప్రజల చొరవను ప్రోత్సహించడానికి, ప్రజాస్వామ్యాన్ని విస్తృతపరచాలి

పెద్దపరిశ్రమలు, కంపెనీల లాభాలైన, లాభాలు ఎక్కువతరమైన పరిమితులు పెట్టాలి అదనపు మొత్తాన్ని నిర్బంధరుణంగా తీసుకోవాలి దీనిని, పెద్దకంపెనీల రిజర్వులనుకలిపి, జాతీయ అభివృద్ధినిధిగా వెలికితీయాలి జాతీయ అవసరాలకు అనుగుణంగా ఈ నిధిని ప్రభుత్వ, పైగేజీలరంగాలలో ఉపయోగించాలి

ముఖ్యమైన సరకుల విదేశ వ్యాపారాన్ని ప్రభుత్వమే పూర్తిగా నిర్వహించాలి తద్వారా ప్రభుత్వానికి అధికలాభాలు సమకూరుతాయి పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా, ఇతరదేశాలతో వర్తకాన్ని పెంపొందించడానికి అవకాశం కలుగుతుంది దేశంలోకూడా ప్రభుత్వ వ్యాపారాన్ని పెంపొందించాలి

కాస్టోరేషన్‌లాభాలమీద, పెట్టుబడి లాభాల మీద ఇప్పటికన్నా ఎక్కువ పన్నులు విధించాలి వ్యక్తిగత, కుటుంబ ఆదాయాలమీద పరిమితులు పెట్టాలి. వ్యక్తిగత సంపదపై పన్నులు వేయాలి

పెద్ద భూస్వాములకు నష్టపరిహారాన్ని జాగ్రత్తచెయ్యాలి సంస్థానాధీశులకు కేంద్ర రాజకీయ రాజకీయ నిలిపివేయాలి. వారు జారిపెట్టివున్న ధనాన్ని నిర్బంధ రుణంగా తీసుకోవాలి

కార్మికులకు కనీస వేతనం

కార్మికులకు జాతీయ కనీసవేతనాన్ని నిర్ణయించాలి అలా నిర్ణయించేలోగా, ఈ కరవు భత్యాన్ని ఉత్పత్తిశక్తిలో కచ్చిత పెరుగుదలనుబట్టి, వేతనాలను నూటికి 25 వంతులు పెంచాలి

అధికార యంత్రాంగల కార్మికసంఘాలను కార్మికులపైరుద్దే విధానాన్ని కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకిస్తుంది కార్మికసంఘాల ప్రజాస్వామ్య ప్రాతిపదికపై, ప్రతీ కార్మికుడూ ఓటేసే యూనియన్ ఏర్పడడానికి దోహదం చేసే చర్యలను కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తుంది.

సమానమైన పనికి సమానమైన జీతం ఇవ్వాలి వివాహిత స్త్రీల ఉద్యోగాలపై నిషేధాలు తొలగించాలి భూమిలోనూ, అన్ని రకాలైన అస్తులు పొందే హక్కు స్త్రీలకు కుండాలి

ప్రజాస్వామ్యాన్ని విస్తరింప చేయటానికై ఎగువ శాసనసభలను రద్దు చేయాలి రాష్ట్రాలకు ఇతోధిక అధికారాలు, ముఖ్యంగా ఆర్థిక రంగంలో ఇవ్వాలి న్యాయ కార్యనిర్వాహక శాఖలను వేరు పరచాలి ఎన్నికలన్నింటిలో దామాషాప్రాతినిధ్యాన్ని ప్రవేశపెట్టాలి

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని రద్దుచేయాలి పోలీస్ కోడ్‌లో తీవ్రమైన మార్పులు చేయాలి కాలాలకు, లాఠీచార్జీలకు, పోలీసులకున్న అధికారాలను కత్తిరించాలి

విదేశాంగ విధానం

విదేశాంగ విధానంపై ప్రణాళికలో ఇలా పేర్కొన్నారు

"మన విదేశాంగ విధానాన్ని, శాంతిమార్గంనుంచి, సైనికకూటాలను వ్యతిరేకించే మార్గం నుంచి మళ్ళించడానికి, అభివృద్ధినిరోధకులను కమ్యూనిస్టుపార్టీ ప్రతిఘటిస్తుంది మన విదేశాంగ విధానాన్ని మరింత బలపర్చడానికి ప్రయత్నిస్తుంది

"రామస్వామిలో భారతదేశ సంబంధాలను తెగతెంపులు చేసుకోడానికి, పోరాటాన్ని ఉధృతపరుస్తుంది

"గోవా విముక్తి ఉద్యమానికి అన్ని విధాల సహాయపడటానికి ప్రయత్నిస్తుంది మన మాతృభూమిపై ఈ మలినాన్ని నిర్మూలించేందుకు, ప్రభుత్వం తనువిధంగా కార్యం చేయాలని కోరుతుంది

"భారత పాకిస్తాన్ దేశాల మధ్య స్నేహ సంబంధాల స్థాపనకు పత్రికలకు, సాంస్కృతిక తదితర సంబంధాల అభివృద్ధికి, ఉభయదేశాల ప్రజలు ఒకరినొకరు అవగాహన చేసుకొనే పాత్రాలను వృద్ధిపొందించడానికి కమ్యూనిస్టుపార్టీ పాటు పడుతుంది.

"శాంతిమార్గాన్ని అనుసరించడం వల్ల, సామ్రాజ్యవాదుల యుద్ధ ప్రయత్నాలను, ఆసియా దేశాలను సైనిక కూటాలలోకి లాగాలనేవారి పన్నాగాలను ఎదుర్కొనడంవల్ల, తటస్థ విధానాన్ని వ్యతిరేకించి, ఆసియా సామైక్యతా నిర్మాణానికి తోడ్పడ్డంవల్ల, చైనా ప్రజారిపబ్లిక్‌తోపాటు, పంచశీలాలను రూపొందించడంవల్ల, సోషలిస్టు, ప్రజాస్వామ్య, శాంతి శిబిరాల దేశాలతో స్నేహసంబంధాలు పెట్టుకోవడంవల్ల ప్రపంచ దేశాలలో భారతదేశం ప్రముఖస్థానాన్ని సంపాదించింది కమ్యూనిస్టుపార్టీ ఈ పరిణామాన్ని సర్వదా కోరుతూ వచ్చింది దానికోసమే, ఇతర ప్రజాతంత్ర శక్తులతో కలసి కమ్యూనిస్టు పార్టీ పోరాడింది.

"అయితే, ఈ పురోగమనం ఇలా వున్నప్పటికీ, ఆర్థికవ్యవస్థలో కొన్ని అంశాలు పాక్షికంగా మెరుగు పడినప్పటికీ, స్వాతంత్ర్య పోరాట కాలంలో ప్రకటించిన లక్ష్యాలకు దేశం ఇంకా చాలాదూరంగానేవుంది

"అర్థికంగా మనం ఇంకా వెనుకబడే వున్నాం ఇతరులపై ఆధారపడుతున్నాం ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిలో ఇది మన జాతీయ భద్రతకే తీవ్రప్రమాదాన్ని తెచ్చిపెడుతుంది

కాంగ్రెస్‌పార్టీ మాటలుచేతలు

"ఇటీవలి సంవత్సరాలలో దేశంలో సర్వతోముఖాభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ చెప్పుకొంటోంది కాని, వాస్తవ విషయాలు దీన్ని నిరూపించడ లేదు ఇక్కడ కొంత, అక్కడ కొంత స్వల్పంగా అభివృద్ధి జరిగివుండవచ్చు కాని మనం భారతదేశాన్ని మొత్తంగా చూచి పట్టుబడితే, పొలవర్గం మనకు చెప్పే పరిస్థితి ఎక్కడా కనపడదు అతి తక్కువ పురోగమనం, జరగడమేగాక, నిజమైన పురోగమనానికి పునాదులు కూడా పడలేదు

"ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, సోషలిస్టు పదజాలంచాటున, సంపన్నులకు మరింత సంపదచేసి పెట్టుతున్నాయి ప్రజలలో అధిక సంఖ్యాకులైన కార్మికులు, రైతులు, దేశపనివారు, మధ్యతరగతి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వర్తకులు, చిన్న ఉత్పత్తిదారులు, అవసరాలపట్ల శ్రద్ధ కనించడంలేదు

"మన రాజకీయ జీవితంలో అందోళనకరమైన విషయ మరొకటి కనబడుతోంది పొలవర్గపార్టీ నియంత్రత్వ పోకడలను ప్రదర్శిస్తున్నది. ప్రభుత్వ యంత్రం ప్రయోజనాలను తన పార్టీకి ప్రయోజనాలతో సమీకరిస్తోంది

"అధికారమదంలో మునిగిన పొలవర్గపార్టీ, అనేకసందర్భాలలో ప్రజల నిరసనను పెడచెవిన పెట్టుతోంది ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, బాహాటంగా ఉల్లంఘిస్తోంది

"కోట్లాది ప్రజలకు సంబంధించిన కీలకమైన జాతీయ సమస్యలపై, కాంగ్రెస్ పార్టీలోనే నిర్ణయాలు చేస్తున్నారు తమకున్న నిరంకుశమైన మెజారిటీతో శాసనసభలలో ఈ నిర్ణయాలను ఆమోదింప చేస్తున్నారు

ప్రజలకు గొప్ప అవకాశం

కరక్టే జనరల్ ఎన్నికలు దగ్గర్లో కాంగ్రెస్ పాలనపై తీర్పుఇవ్వడానికి ప్రజలకు గొప్ప అవకాశాన్ని కలిగిస్తున్నాయి దైనందిన సమస్యలు, నిర్బంధవిధానానికి, దుమ్మపాలవటం, ప్రజాస్వామ్య నిరాకరణకు నియంత్రత్వ పోకడలకు స్వస్తిచెప్పించి, సర్వతోముఖాభివృద్ధికి రాచబాటవేసే విధానాలు ఏమిటో స్పష్టంగా చెప్పగలిగే అవకాశం ప్రజలకు లభించింది

"ఈ ఎన్నికలలో ప్రజాతంత్ర పార్టీలతో, వర్గాలతో బలమైన స్థానంచేసికోడానికి కమ్యూనిస్టు పార్టీ ప్రయత్నిస్తుంది శాసనసభలలో ప్రజల కోర్కెలను నిర్భయంగా ప్రకటించగలిగేవారు కనిష్ట ప్రమాణంతో స్థానాలు సంపాదించేట్లు పాటు పడుతుంది.

"ప్రజాతంత్ర ఉద్యమం భాగా బలంగా వున్న రాష్ట్రాలలో, ప్రజాతంత్ర పార్టీల, వ్యక్తుల మైత్రి ప్రాతిపదికపై ప్రజాతంత్ర ప్రభుత్వాలు ఏర్పడే పరిస్థితులను సృష్టించడానికి కమ్యూనిస్టుపార్టీ పాటుపడుతుంది అట్టి ప్రభుత్వాలు అనేకవ్యక్తులు ప్రాతిపదికపై పనిచేస్తాయి కక్షతీరుచేకుండా ప్రజలకు సేవచేస్తాయి

"ఇతరరాష్ట్రాలలో తన స్థానాన్ని, ప్రజాతంత్ర ప్రతిపక్ష స్థానాన్ని బలపర్చడం చేయడం, కమ్యూనిస్టుపార్టీ ధ్యేయంగావుంటుంది"

భారత మిత్రుడు బెన్ బ్రాడ్‌లీ అకాల మరణం

లండన్, జనవరి 3

మోరట్ కక్షిదారుగా నిందితులలో ప్రముఖులలో ఒకరయిన బెన్ బ్రాడ్లీ యనే బ్రిటిష్ ప్రముఖ కమ్యూనిస్టు నిన్నరాత్రి హాస్పిటల్‌లో మరణించారు

క్రిస్టమస్ రోజున మక్కువాతం వచ్చి ఆయనను హాస్పిటల్‌లో చేర్చారు చనిపోవునప్పటి కాయన వయస్సు 69 ఏళ్లు

1927 నుండి 29 వరకూ ఆయన భారతదేశంలో వుండి రైతు, కార్మికోద్యమాల నిర్మాణానికై కృషిచేశారు 1929 మార్చిలో ఆయనను చాలమంది ప్రముఖ

ఆహారపదార్థాల ధరలు పెరిగినందున కరువుభత్యాలు పెంచాలి

గుంతకల్లు బహిరంగసభ డిమాండు

గుంతకల్లు, జనవరి 2

ఆహారపదార్థాల ధరలు పెరగినందున కరువు భత్యాలు పెంచాలని కోరుతూ గుంతకల్లు రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ యాజమాన్యాన జరిగిన బహిరంగ సభలో తీర్మానించారు.

సదరన్ రైల్వే యూనియన్ గుంతకల్లు బ్రాంచి యాజమాన్యాన డిసెంబరు 27వ ఇక్కడ జరిగిన బహిరంగ సభకు అఖిలభారత రైల్వే కార్మిక కాంగ్రెసుకు శ్రీ యస్ సుబ్రహ్మణ్యస్వామి గారు అధ్యక్షత వహించారు

పాలకుడివిజన్ పరిపాలన ఇబ్బందులను వివరిస్తూ శ్రీ గోవిందాచారి గారు ఉపన్యసించారు

అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్యస్వామిగారు ఇలా ఉపన్యసించారు

"ఎట్టియేర్పాట్లు చేయకుండా రైల్వేలలో డివిజనల్ ఆఫీసులు ఏర్పాటు చేయమని ఎవరుకోరారు? అంతకుముందు రీజినల్ ఆఫీసులు ఏర్పాటుకని అని పనిచేయలేకపోతే ఇప్పుడు డివిజనల్ ఆఫీసులు ఏర్పాటు చేస్తున్నారు దీనినంతటినిచూస్తే రైల్వేబోర్డువారు పిచ్చితుగ్లక్ వారత్వము పుచ్చుకొన్నట్లు తోస్తున్నది

ఉత్తరకొండూస్తానంలో యిలాంటి ఏర్పాటు చేయకుండా దక్షిణదేశము లోనే ఈ ఏర్పాట్లు ఎందుకు చేస్తున్నారు? గుంతకల్లులో పరైన ఆఫీసు కట్టకుండా దూర ప్రాంతాలనుంచి వచ్చిన యూడవ తరగతి వుద్యోగులకు ఇండ్లవసతి, నీటివసతి, వారి బిడ్డలకు విద్యావకాశములేకుండా ఈ డివిజనల్ పద్ధతిని ఎవరు ఏర్పాటు చేయమన్నారు? వారు సక్రమంగా పనిచేయడములేదని యజమానికి రాబడములేదని డి ఆర్ రూల్సు ఎందుకు జారీచేస్తున్నారు? ఎక్కడయినా ఐండికేటు పోతే ఎమర్జన్సీగా అన్ని ఏర్పాట్లు చేసుకొంటారు కదా! మరి ఇంత పెద్ద డివిజన్ సిస్టం ఏర్పాటు చేసి నష్టము అన్ని సదుపాయాలు కల డివిజన్‌ను ఎందుకు ఏర్పాటు చేయలేదని అడుగుతున్నాను

సీనియారిటీ అమలుజరపాలి

"రైల్వేబోర్డు అధ్యక్షుడు రిటైరు అయితే అతని స్థానంలో సీనియర్‌ను నియమించటము పోయి జూనియర్‌కు స్థానము కల్పించుటకు ఏర్పాటు చేయుటకు ప్రయత్నిస్తే సీనియరుగా వున్న సభ్యుడు సమ్మె చేయడానికి సిద్ధంగా వున్నప్పుడు ప్రభుత్వము నష్టకొని సీనియరుగావున్న సభ్యునికే రైల్వేబోర్డు అధ్యక్షత పదవినిచ్చారు అట్లే అందరికీ సీనియారిటీ అమలు జరపాలని కోరుతున్నాను

బ్రిటిష్‌వారు మనదేశము విడిచి పోయేటప్పుడు తొందరగా పోమిషన్ వేశారు ఇప్పటికి పది ఏండ్లు దాటిపోయినది డివిజనల్ పద్ధతులవల్ల కష్టనష్టములు పెరిగిపోయినవి కొనుగోలు శక్తి తగ్గిపోయినది. దేశములో ప్రత్యేకము మూడు బ్రిబ్యూనల్స్ ద్వారా జాబ్లకు, యూడవ తరగతి వుద్యోగులకు జీతాలు పెంచాలని బ్యాంకు ట్రిబ్యూనల్, పురోహిత్ ట్రిబ్యూనల్, ఇన్సూరెన్స్ ట్రిబ్యూనల్స్ ప్రకటించాయి దాని ప్రకారంగా రైల్వే కార్మికులకు కూడా పెంచాలంటున్నాను అంతేకాదు మధ్యవర్తి కోర్టు ద్వారా తగాదాలు తెంచుకోవాలనికి మధ్యవర్తి కోర్టు ఏర్పాటు చేయుటకు మధ్యవర్తి కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండు చేస్తున్నాను

ఈ మధ్య ఐయన్‌టి యు సి కాన్పరెన్సు శ్రీ వానవదా 25% జీతము పెంచాలని, సమ్మెలు చేయటానికికూడా తయారుగా వుండాలని పిలుపు యిస్తున్నారు ఇది చాల మంచిది కాని వారు ఎంతవరకు నిలబడుతారనేదే సందేహాస్పదం

ఐక్యతకు ఆటంకాలు

"ఇరవయ్యే ఐక్యత ఐక్యతలోనుండు రైల్వే మెన్ ఫెడరేషన్, రైల్వే అసోసియేషన్ కలిసిపోవడానికి సంవత్సరము క్రితమే నిర్ణయమైంది కాని శ్రీ కాసవదాసుగారు ఉత్తర దేశములో రెండు యూనియన్లు, దక్షిణ దేశము ఒకయూనియన్ సభ్యత్వ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పున్నదోలేదో చూడటానికి కొంతకాలం నిరుపయోగపడుతున్నట్లు సంతరుమదేశారు ఇలాంటి ఆలస్యము కార్మికుల ఐక్యతకే భంగము యిలాంటివాను కార్మికుల ఆశయాలను కాలయము చేస్తుందని మనకు తెలుసు కాబట్టి కార్మికులు, గుమాస్తాలు, అందరూ కలిసికట్టుగా యూనియన్ పదుపుకొంటూ విజ్ఞానవంతులైన యూడవ తరగతి వుద్యోగులు చొరవతీసుకొని బలమైన యూనియన్‌గా రూపొందించుకుని కార్మికుల ప్రత్యేకంగా కోరుతున్నాను

న్యూ పెన్షనరిటీరూల్సును మనపై పడ్డదానికి రైల్వేబోర్డు పార్లమెంటులో బిల్లు పాసుచేసుకొంది దీని వల్ల కార్మికుని స్వేచ్ఛత భంగము కలుగుతుంది దీనిని కూడిచిపారవేయడానికికూడా కార్మికులు ముందుకు రావాలని కోరుతున్నాను.

పంచవర్ష ప్రణాళిక

"రైల్వేకార్మికులను, వారి కోర్కెలను నిరాకరించి పంచవర్ష ప్రణాళిక అమలుజరుపుటకు ప్రయత్నిస్తే అది నిష్ప్రయోజన మవుతుందని, జయప్రదము కావని తెలియజేస్తున్నాను అంతేకాదు, ప్రభుత్వ పంచవర్ష ప్రణాళిక శాలనులో 60 లక్షల కార్మికులు నిరుద్యోగులైతే రెండవ పంచవర్ష ప్రణాళిక అమలు ద్వారా ఒక కోటి మంది కార్మికులు నిరుద్యోగులు అవుతారు

ఆహారధరలు 55 సంవత్సరమున్న కన్నా 40% ఎక్కువ పెరిగాయి వాటిని 55 సంవత్సరములోవున్న ధరలకు సరిగ్గా తగ్గించకపోతే రాజీనామా యివ్వమని అధికారంలో వున్న వారిని కోరుతున్నాను అంతేకాదు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిగారు రాజీనామా యిచ్చినది అరియలూరు ప్రమాదానికి కాదు తాను కొన్ని బాధ్యతలు యూనియన్‌కు చేశాడు వాటిని నిలబెట్టుకొని కామరాజు శాశ్వత మంత్రి పదవి నుంచి తప్పుకున్నారు యిక నూడు సెలవుకు ఎన్నికలు సమీపిస్తున్నవి మన మంత్రులు మనలను ఓట్లకోసము గారడీ చేస్తారు వాగ్దానాలు ప్రకటిస్తారు అని నమ్మి మోసపోకండని విజ్ఞప్తి చేస్తున్నాను మన కోర్కెలకోసం మనము ఎల్లప్పుడు ఐక్యతతో నిలబడి పోరాడకపోతే యుంటుందని మనవి చేస్తున్నాను "అంటూ శ్రీ సుబ్రహ్మణ్యస్వామి గారు తమ వుపన్యాసాన్ని ముగించారు

సదరన్ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి వి ఆనందరావుగారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కొరకు కృషి చేస్తున్న ఎంప్లాయీస్ యూనియన్‌ను బలపరచవలసిందిగా విజ్ఞప్తి చేశారు

అనంతరం ఒకేక్యక్తి (వన్ మేన్) ట్రిబ్యునల్ నియమించాలనీ, స్టైఫండు పెంచాలనీ కోరుతూ సభలో తీర్మానాలు చేశారు

బిట్రగుంట బ్రాంచి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుని రాజీనామా

బిట్రగుంట, జనవరి 2

బిట్రగుంట స్థానిక ఎంప్లాయీస్ యూనియన్ బ్రాంచి ప్రెసిడెంట్ ఆర్ వైద్యనాథన్ డిసెంబర్ 29 వ తేదీన తనపదవికి రాజీనామాయిచ్చారు ఈయన స్థానికి డాక్టర్లు లంచాలు తీసుకొంటున్నారని బుజువైనప్పటికి, ఆ డాక్టర్లు యిద్దరితోను, కార్మికవ్యతిరేక లను అధికారులతోను చేతులు కలిపి యూనియన్‌పైనను, దాని కార్యకలాపాలపైనను బహిరంగంగా దుష్ప్రచారమును చెంచలు పెట్టారు ఈ కార్మిక ద్రోహపు చర్యలను యూనియన్ సెక్రటరీ వ్యతిరేకించడమే ప్రెసిడెంటు గారి రాజీనామాకు ముఖ్య కారణము ఈ సంవత్సరంలో బ్రాంచి కార్యవర్గం నిన్న సమావేశమై ప్రెసిడెంటు రాజీనామాను ఏకగ్రీవముగా ఆమోదిస్తూ, రాజీనామా లేఖలో వివరించిన కారణాలకు తీవ్ర ఆసమ్మతిని తెలియజేసారు

నెల్లూరు పట్టణ ప్రెస్ పనివారి కనీసకోర్కెలు

వెంటనే అమలుజరపాలని సర్వసభ్య సభలో తీర్మానం

నెల్లూరు, జనవరి 2

నెల్లూరు పట్టణ ప్రెస్ కార్మికుల యూనియన్ సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ పి రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది శ్రీ పి ఎత్తిరాజులుగారు అధ్యక్షులుగాను, శ్రీ షేక్ దస్తగిరిగారు కార్యదర్శిగానుగల సూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు చర్చల అనంతరం క్రింది కనీసకోర్కెలను వెంటనే అమలు జరపాలని కోరుతూ తీర్మానించారు

1 ప్రెస్ పనిచేయు రోజులలో రోజుకు ఉదయం గం 6 ల, మధ్యాహ్నం గం 4 ల కంటె పనికాలము మించరాదు

2 అన్ని ప్రెస్‌లలోవున్న కేళ, పండుగ సెలవులను ఈ క్రింద సుదహరించిన పద్ధతిన యివ్వాలి

భోగిపండుగ ఉ॥ ½ రోజు, పెద్ద పండుగ 1 రోజు, కనుమ పండుగ 1 రోజు, జనవరి 26 తేది రిపబ్లిక్ డే 1 రోజు, మహాశివరాత్రి 1 రోజు, రంగనాథస్వామి తలంబ్రాలు ½ రోజు, తేన 1 రోజు, నరసింహస్వామి కొండ 2 రోజులు, శ్రీరామనవమి 1 రోజు, కృష్ణజయంతి 1 రోజు, మహాలయ అమావాస్య 1 రోజు, ఆగష్టు 15 తేది 1 రోజు, ఆయుధపూజ 1 రోజు, విజయదశమి 1 రోజు, దీపావళి 1 రోజు, విజాయకవితి 1 రోజు, వైకుంఠ ఏకాదశి 1 రోజు, ఉగాది 1 రోజు

ప్రతిపనివానికి సిక్కులీవు, ప్రివిలేజి లీవు, క్యాజువల్ లీవులను పూర్తిగా అమలుజరపాలి

3 పనిగంటల శాలము ముగిసిన వెంటనే చేయించు అదనపు పనికి (ఓవర్ టైమ్) ఒక గంటకు మరొక గంట లెక్క వేతనము యివ్వాలి

4 పనివారల మామూలు కలుపు దినములలో పనిచేయించు పెడల శాలను గంటల పరిమితి శాలమునకు ఒకరోజు వేతనమును యివ్వాలి

5 ప్రతి సంవత్సరము ప్రతి కర్మకు యింక్రిమెంటు చేయాలి

6 కొత్తగా చేరిన కాలంలోపుకు శాలను సెలలు పని చేస్తేకొనిన తరువాత సెలవకు 15 ల చేతనముతో ప్రారంభించాలి

7 సంవత్సరమునకు రెండు జతల పనిచేయునపుడు చేసుకొనుటకు ఊడుపులను యివ్వాలి

8 సంవత్సరమునకు ఒక సెల బోనసు యివ్వాలి

పశ్చిమ జర్మనీ ఛాన్సులరు డాక్టరు కాన్రాడ్ అడెనోయర్ భారత రాయబారి శ్రీ అరధిల్ సంగీతాలతో ప్రసంగించారు

తెప్పలు

దేవరపల్లి పంచాయితీ అధ్యక్షుని ఎన్నికలో జాప్యం

మహాశయా!

విజయవాడ తాలూకా దేవరపల్లి గ్రామ పంచాయితీ బోర్డుకు సాధారణ ఎన్నికలు ది 8-5-56 వ తేదీన జరిగినవి అనగా యిప్పటికి 7 నెలలు కడచిపోయినవి అయినప్పటికి ఆ బోర్డుకు యింకాటికి అధ్యక్షుని ఎన్నిక జరగకపోవటం ఎంత శోచనీయమో చెప్పనక్కరలేదు

అధికారులేమీటంటా కంకిపాడు డిప్యూటీ పంచాయితీ ఆఫీసరు శాస్త్రీయ అధ్యక్షుని నియమించి శ్రీ ఎన్నిక జరిపించారని, ఆ ఎన్నిక చెల్లుతుందా లేదా అని ఈ ఏడు నెలలనుంచీ జిల్లా పంచాయితీ ఆఫీసరు శాలం వెళ్ళి అడుగుచున్నారు పంచాయితీబోర్డు సభ్యులు ఆఫీసు కార్యాచరణలు ఐ జి గారికి, లోకల్ బోర్డు సెక్రటరీగారికి వీటి నన్నూ పెట్టుకున్నా ఆ సమస్య యింకాటి వరకూ తేల్చలేదు

యిలా జాగుకు కారణులైనవారిపై చర్యతీసుకోవాలని, సదరు పంచాయితీ బోర్డుకు అధ్యక్షుని ఎన్నిక వెంటనే జరిపించాలని ఐ జి గారిని కోరుచున్నాను

ఇట్లు,
కళ్లం సూరారెడ్డి
కార్యదర్శి కా॥ రై॥ సంఘం

అడవికొలను గ్రామ గోభూమి

మహాశయా,

పశ్చిమ గోదావరిజిల్లా కాకినాడ తాలూకా అడవికొలను గ్రామమునకు పడమరవైపున 80 యకరముల భూమి వున్నది దానిని పూర్వము కొందరు ఆక్రమించుకొనుటకు ప్రయత్నించగా గ్రామస్థులు అడ్డుకొనుచుండిరి కొద్దిసమయము తరువాత ఆ భూమి కమిటీ పెనయోగానికి వుండవలెనని నిర్ణయించి దానికి గోభూమి అని పేరు పెట్టారు అది ఈ జాడు కొందరుస్వార్థపరులు ఆక్రమించుకొని, దానిని క్రయించి స్వంతపొలాలలో కలుపుకొన్నారు ఈ విషయం పై అధికారులకు తెలియజేయగా రెవెన్యూ యిన్స్పెక్టరువచ్చి విచారించి వెళ్ళారు గాని యింతవరకు సదరు ఆక్రమణదారులను తొలగించలేదు గాక వెంటనే ప్రభుత్వమువారు తగినచర్య తీసుకొని ఆక్రమణ దారులను తొలగించి, సదరుభూమిని గ్రామసమితి వినియోగానికి ప్రత్యేకించాలని ప్రార్థించుచున్నాను

ఇట్లు,
మస్తాన్ రావు

డాక్టరులేని దర్శి ఆసుపత్రి

మహాశయా,

సుమారు ఒక లక్ష జనాభా కలిగి నటువంటి పరిశ్రమలవారి జనాభా కలిగి "క్వాలిఫైడు" డాక్టరు కలిగిన జిల్లా బోర్డువారి ఆసుపత్రి ఒకటి మాత్రమేవున్నది. ఈ ఆసుపత్రిలో ఒక్కొక్కప్పుడు ప్రథమ చికిత్స కరవగును "టించరు అయోడిన్"కూడా అర్థమవుతుటలేదు. ఈ శాలాశాలోని ప్రజలు ఏ చిన్న వ్యాధి వచ్చినా ఒంగోలుగాని, గుంటూరు గాని పోవలసివస్తూవున్నది అసలే ఆర్థికంగా కష్టపడియున్న ఈ పరిశ్రమలవారి లోని పేదప్రజలు తమ వ్యాధుల నివారణకు తగు సలహాలు కూడా లభించక సతమత మగుచున్నారు

పేరున్నిటికి పైగా ఈ ఆసుపత్రి డాక్టరును బదిలీ (ట్రాన్సఫర్) చేయగా వారు 18-8 56 తేదిన దర్శి గ్రామము విడచివెళ్ళారు అప్పటినుండి ఇప్పటివరకు 5 నెలలైనా ఆసుపత్రికి మరియొక డాక్టరును నియమించుట జరగలేదు కనీసం జిల్లా మెడికల్ ఆఫీసరుగారినీ, మెడికల్ సర్వీసుల డైరక్టరుగారినీ, మంత్రిగారినీ, దర్శి గ్రామవాసులైన మేము యీ విషయమును గురించి మెమొరాండములు పంపించి యున్నాము కాని ఇంతవరకు ఫలితం శూన్యం ఇప్పటికైనా ప్రభుత్వం వారు ఈ విషయంలో జోక్యం కలిగించుకొని అన్నివిధాలా అభివృద్ధిలో నున్న దర్శి ఆసుపత్రిని తమ ఆధీనంలోనికి తీసుకొని పునరుద్ధరించవలెనని యూ, ఆసుపత్రికి వెంటనే డాక్టరును నియమించవలెననియూ కోరుచున్నాను

ఇట్లు,
జి. తిరుపతిరావు
దర్శి, నెల్లూరుజిల్లా

అగ్నిమాపక కేంద్రాలు యెందుకున్నట్లు?

మహాశయా!

డిసెంబరు 22 వ తేదీన కర్నూలు జిల్లా పెద్దకొడుమూరు గ్రామము మహాత్మ్యదీయ పీఠిలో నిప్పు అంటుకున్నది మంటలు పూరంతా వ్యాపించే ప్రమాదపరిస్థితి ఏర్పడింది ఇట్టి సమయంలో గ్రామ ప్రజల తరఫున "వెలగోడులో ఒక పీఠి మొత్తం అగ్నిప్రమాదానికి గురి అయిందని మంటలార్పే యంత్రాన్ని రక్షణంపంపాలంటూ అతికోజాసాయం క్రం 5½ గం॥ సంధ్యాల ఫైర్ ఆఫీసుకు ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాం ఇవ్వడం జరిగింది "నిప్పంటుకొన్న పరిస్థితి ఏవిధంగావుంది? నీటిసౌకర్యమువుందా? సాధ్యా సాధ్యాలు ఎలావున్నాయి తెలుపండి" అంటూ మర్నాడు ఉదయం సంధ్యాల ఫైర్ ఆఫీసువారు టెలిగ్రామం పంపారు ఇండ్లు తగలబడి నాశనమైపోతూవుంటే, సహాయపడమని ప్రజలు మొరపెట్టుకుంటే, పరిస్థితి ఎలావుందని నీవు అడుగుతావులో వుందా? అని మీరమేపాలు తెక్కపెట్టకూర్చోవడం శోచనీయం కనీసం ఇకముందైనా ఇలాంటివి జరుగకుండా ప్రభుత్వం తగుచర్య తీసుకోవాలని కోరుతున్నాను

ఫైర్ ఇంజన్లు రాకపోయినా గ్రామస్థులు ఎంతో చొరవతీసుకొని మంటల నార్పివేశారు అయినప్పటికి పదిఇండ్లు దహనమైపోయాయి ధాన్యం, వస్తువులు, మరికొంత డబ్బు మనూరు 10, 12 వేల ఆస్తి అగ్నిపాలయింది అందువల్ల ప్రజాప్రభుత్వం ఆర్థిక, తదితర సాయం వెంటనే చేసి బాధితులను ఆదుకోవాలని కోరుతున్నాను

ఇట్లు,
ఎ సుదర్శనవర్మ
పంచాయితీబోర్డు అధ్యక్షులు,
వెలగోడు, కర్నూలుజిల్లా

బిట్రగుంట హైస్కూలు

మహాశయా!

నెల్లూరుజిల్లా, బిట్రగుంట గ్రామములో 1952 సం॥లో జిల్లా బోర్డు హైస్కూలు స్థాపించబడింది ఇందు నిమిత్తం యేర్పడిన కమిటీ అనేక ప్రయత్నాలు చేసి, తాము వాగ్దానము చేసిన వ 10,000 లను, 5 ఎకరాల భూమిని యిచ్చి వాదాపు 1½ సం॥ అయింది. కమిటీ తన వాగ్దానములో సరిపుచ్చక అద్దె లేకుండా 2½ కడులకు సరిపడేటట్లు తాత్కాలిక షెడ్లు వేయించారు శాశ్వతముగ కట్టి పునాదులతో ఆరు కడులు కట్టించి తాత్కాలికముగ కప్పు వేయించారు ఒక మంచినీటి బావిని త్రవ్వించారు 8 బెంచీలు బ్లాక్ బోర్డులు, 8 కుర్చీలు, గణితపరికరాలు సరఫరా పనిముట్లు రెండు సెట్లు, దాదాపు 800 మంది విద్యార్థులు కూర్చొనేందుకు చక్కని పీటలు సరఫరా చేశారు విచిత్రమేమంటే కమిటీ యీ విధముగ పాటుపడుచున్నప్పటికి దురదృష్టవశాత్తు ప్రభుత్వమువారు కనీసం చలించలేదు స్కూలుభవన నిర్మాణానికి ప్రాథమిక చర్యలైనా తీసుకొన్నట్లు కన్పించడములేదు కాని కమిటీవాగ్దానాన్ని తెల్లించక పూర్వం గత ఆంధ్ర ప్రభుత్వం "యిదుగో స్కూలును యిప్పుడు తీసేస్తాం, యింకా కొంతసేపటికి తీసేస్తాం" అని చీటికి మాటికి 3 నెలలోగ పుత్తడ్యను పంపడములో ఆలస్యము చేయలేదు కాని తనవంతు పని సరకేర్పరచలని చప్పట్లకి "నేను చెప్పినట్లు చేయి, నేను చేసేటట్లు చేయకు" అనే పద్ధతిని అమలు జరుగుతూంది ఇంతేగాక వాదాపు 600 మంది విద్యార్థులు, 32 మంది టీచర్లు, 17 క్లాసులవున్న హైస్కూలుకు యీనాడు 8 కుర్చీలు, 8 బ్లాక్ బోర్డులు జిల్లాబోర్డు సరఫరా చేసినదంటే విద్యదానికి యెంత అభివృద్ధికి దిక్కవుతుందో తెలుస్తుంది ఈ పరిస్థితులలో ప్రభుత్వ చొరవట్ల ప్రజలలో అసంతృప్తి, స్కూలు కమిటీలో నిరుత్సాహం యేర్పడింది ఇప్పటికైనా ఆంధ్ర ప్రభుత్వం తన కలతుపనిత్వంతముగా సరకేర్చి హైస్కూలు పురోభివృద్ధికి పాటు పడుతుందని ఆశిస్తున్నాను

ఇట్లు,
వై. సుందరమూర్తి, కార్యదర్శి,
హైస్కూలు కమిటీ, బిట్రగుంట

తణుకు

తణుకు తాలూకా రమణాయిపేట సెల్ కార్యదర్శుల సమావేశం డిసెంబరు 26 వ తేదీన తణుకులో శ్రీ కోటిపల్లి అప్పన్నగారి అధ్యక్షతన జరిగింది సమావేశానికి జిల్లా పార్టీ కార్యదర్శులు శ్రీ కొక్కిలపూడి శామారావుగారు హాజరయ్యారు

బజారుధరలు

విజయవాడ, జనవరి 4

(మధ్యాహ్నం గం 1 కరకు)

ధాన్యం ధరలు

	పాత	కొత్త
24 నెంబరు	29 8 0	25 4 0
కంకసన్నాలు	28 2 0	28 10 0
12 నెంబరు	27 12 0	28 0 0
అక్కుళ్ళు	27 12 0	28 4 0
కనుము	26 12 0	22 12 0
కొణాయకి	26 12 0	

బియ్యం ధరలు

24 నెంబరు	71 0 0	57 0 0
కంకసన్నాలు	67 0 0	54 0 0
12 నెంబరు	64 0 0	52 8 0
అక్కుళ్ళు	64 0 0	52 0 0
కనుము	61 0 0	52 0 0
కొణాయకి	61 0 0	

అపరాల ధరలు

మినుములు 240 పౌ॥	51 0 0	
కందులు	29 0 0	
నల్లపెసలు(పూగాడి) 88/-	40 0 0	
పచ్చ పెసలు 280	38 0 0	
పచ్చ పెసలు (పొట్టవి)	41 0 0	
పెసరలు (శంజాలు)	37 0 0	
ధనియాలు 90 పౌ॥	28 0 0	
ఉలవలు	28 0 0	
ఆవనూనె	58 0 0	
పంచదార (ఉయ్యూరు)	38 9 9	
కొబ్బరి నూనె డబ్బా	29 0 0	
వెల్లుల్లి మణుగు	6 0 0	
చెల్లం ,,	3 8 0	4 8 0
మిర్చి ,,	17 0 0	20 0 0
నీరుల్లి ,,	3 8 0	4 2 0
చింతపండు ,,	3 4 0	5 12 0
నువ్వుల నూనె (మణుగు)	22 0 0	
కేరు పెసరపప్పు 177పౌ॥ 58/-	60 0 0	
,, నూనె మణుగు	16 18 0	
,, కేక్ 160 పౌ॥	15 8 0	
,, పుడ్డింపిండి 160 పౌ॥	17 8 0	
కొబ్బరిబొగ్గులు 1000		
కొత్త	145 0 0	
పసుపు చుట్టి	110 0 0	
సంచులు 100	108 8 0	
పార్వర్డు	108 8 0	
ఖర్జూరం మణుగు	6 14 0	

జమ్మీవారి లివర్ క్యూర్

బిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు

రోగుల సహాయార్థము మా డాక్టరు ప్రతినెల నిర్ణీత తేదీలలో ఈ క్రింది స్థలములలో ఆయాతేదీలందు సలహాలిచ్చుటకు విచ్చేయుదురు సలహాలేళలు ఉ॥ 9 గం॥నుండి 11, సా॥ 6 నుండి 8 కరకు మాత్రమే.

స్థలము	తేది		అడ్రస్
నెల్లూరు	8	ఉదయం	మెస్సర్స్ పి ఆర్ గోపాల్‌బ్రదర్స్ కెమిస్ట్సు ట్రంక్ రోడ్
సికిందరాబాద్	8	,,	మెస్సర్స్ డి కె పరేఖ్ & కో. కెమిస్ట్సు జామ్మా మసీద్
హైదరాబాద్	9	,,	మెస్సర్స్ డి కె పరేఖ్ & కో. కెమిస్ట్సు రెసిడెన్సీరోడ్
నల్లగొండ	10	,,	డా॥ డి వి గోపాలరావు, సింథటిక్ డిస్పెన్సరీ, రాంగిరి
తెనాలి	12	,,	కన్యకా పరమేశ్వరి సత్రం
గుంటూరు	14	,,	మెడికల్ స్టోర్సు, కొత్తపేట
బందరు	16	,,	ఆనందఫార్మసీ, కెమిస్ట్సు, మెయిన్‌రోడ్
రాజమండ్రి	19	,,	తత్వరదాస్ అండ్ కో, మెయిన్‌రోడ్
భీమవరం	20	,,	ప్రసాద్‌సన్స్ అండ్ కో, కెమిస్ట్సు, డ్రగ్గిస్టు

జంషెడ్‌పూర్ ప్రతినెల చివర్లనాదివారం ఉదయం, సాయంత్రం
అంధ్ర డ్రగ్గిస్టిక్ అండ్ లిటరరీ సొసైటీ, సర్కీ

ఖరగ్‌పూర్ ప్రతినెల 4వ తేది ఉదయం, సాయంత్రం
యూనైటెడ్ మెడికల్ స్టోర్సు కెమిస్ట్సుఅండ్ డ్రగ్గిస్టు, యస్ టి ఇ 155 రైల్వే మార్కెట్

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్, H. O. మద్రాస్,
ఓరుగంటివారివీధి విజయనగరం — 132/1 హారిసన్‌రోడ్ కలకత్తా — గుండ కృష్ణమూర్తి బిల్డింగ్ 17/828 నాగేశ్వరరావు వంతులరోడ్, విజయవాడ 2

చదవండి!

మనోవికాసానికి - మేటి బాట

ఇందులో

- 'అనేకరకాల పుష్పాలను వికసింపచేయండి' 'విభిన్న ఆలోచనా తోరణులను పోటీపడనీయండి' అనే టుంగ్-తో ప్రసంగం
- 'విభిన్న ఆలోచనా తోరణులమధ్య పోటీ' అనే కోమో జో ప్రసంగం
- 'కళలు, శాస్త్రవిజ్ఞానంపట్ల అనురాగందగు విధానంపై చర్చ' అనే 'పీపుల్సు చైనా' పత్రిక వ్యాసం వున్నాయి

82 పేజీలు — వెల రు 0-12-0

(పోస్టేజి అదనం)

ప్రతులకు

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ,
పీపుల్సు బుక్ హౌస్, హైద్రాబాద్

ప్రాణాన్ని నిలిపేది శరీరంలోని రక్తము వ్యాధి క్రిములు రక్తంలో ప్రవేశించు నప్పుడు ఆరోగ్యం పూర్తిగా చెడిపోతుంది రక్తమును శుద్ధిచేయడానికి దశాబ్దాలుగా సారిబాది సాల్సా ప్రసిద్ధికెక్కింది రక్తం చెడిపోవడంవల్ల కలిగే చర్మ, తదితర వ్యాధులను అన్నింటినీ అది కుదుర్చును నివారణ సరిచేయును ఆకలిని హెచ్చించును కొత్త రక్తమును సమృద్ధిగా పట్టించును చర్మమునకు రక్తమునకు సంబంధించిన మొండి వ్యాధులకు సారిబాదిసాల్సాతోపాటు మాడిక్యరసం కూడా వాడవలెను.



సారిబాది సాల్సా

ప్రశస్తమైన రక్తశుద్ధికారి

సాధనా ఔషధాలయం-డక్కా

ప్రపంచంలో పెద్ద ఆయుర్వేద సంస్థ బ్రాంచీలు, ఏజన్సీలు ప్రపంచమంతటా కలవు

అధ్యక్షులు: శ్రీ జోగేశచంద్రహోమియమ్, ఎ ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్ సి ఎస్ (లండన్) ఎం సి ఎస్ (అమెరికా) లోగడ భగల్పూర్ కాలేజి కెమిస్ట్రీ ప్రొఫెసర్
కలకత్తా సెంటరు డా॥ వరేశచంద్రహోమ్ ఎం బి బి ఎస్, ఆయుర్వేద ఆచార్య, 36, గోల్వార రోడ్, కలకత్తా — 37

మద్రాసు బ్రాంచి - 17 ఎ బ్రాడ్వే హైదరాబాద్ బ్రాంచి అబిడ్‌రోడ్
మైసూరు బ్రాంచి - 94 విల్సర్‌జాంపేట్ పార్కురోడ్ బెంగుళూరు, 1087, శ్రీరాంపేట, మైసూరు.
దక్షిణ ఇండియాకు సోల్ ఏజంట్లు:
శ్రీనివాస మెడికల్ అండ్ ప్యాన్సీమార్టు, రేపల్లె, గుంటూరుజిల్లా

కార్మికుల, చిన్న ఉద్యోగుల జీతాలలో పెరుగుదల

అవసరమని ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ నాయకుల విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 8

జీవితావసర వస్తువుల ధరలు పెరిగినందువలన కార్మికుల, తక్కువ తరగతి ఉద్యోగుల జీతాలను వెంటనే నూటికి 25 వంతులు పెంచాలని, చౌక డిపోల ద్వారా ఆహార పదార్థాలను, కార్మిక తదితర పేదప్రజానీకానికి సప్లయి చేయాలని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ ముస్తఫా మొహియుద్దీన్, శ్రీ కె.ఎల్. నరసింహంగారలు నేడొక పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఒక యూనియన్ పాధ్యం కాదన్న గడిచిన గత రెండు నెలల్లో కార్మిక రంగంలో పరిస్థితి ప్రశాంతంగా వుందని ఇటీవల కార్మికమంత్రిగారు చెప్పినది సత్యదూరమని, అసలు సదరు వాళ్లో యజమానుల మొండితనం మూలంగా, ప్రభుత్వ యోగ్య అనుపాయనిధానం మూలంగా, యజమానులకు పక్షాన ఇచ్చే ప్రకటనల్ల కార్మికుల సమస్యల అపరిష్కృతంగా నిల్చిపోయాయని, ముఖ్యంగా సుంటూరులో నేటి కార్మికుల పరిస్థితి అసంతృప్తికరమని కాదు తమ ప్రకటనలో తెలియజేశారు.

హిందూస్థాన్ ఏరోయిడ్లలో, వీరాజు జూట్ మిల్లులో, విశాఖపట్నం కోస్టింగ్‌లో, నెల్లూరు సిరిమన్న ఫ్యాక్టరీలో, ఆదోని మూలు మిల్లులో, పండలపాక మూలు మిల్లులో కార్మిక సమస్యలు అపరిష్కృతంగా వుండగా కార్మిక రంగంలో పరిస్థితి ప్రశాంతంగా ఉందనటం సత్యదూరమని స్పష్టం చేశారు.

సుంటూరు పోలీసులు, అధికారులు కాపాడుతూంగా యజమానులకు మద్దతు ఇచ్చి కార్మికులపై, ఇళ్ళపై దాడులు చేస్తూ పరిస్థితి విషమించడానికి తోడ్పడ్డారని చెప్పుతూ, ఈ నిర్బంధ విధానం వెంటనే ఆపుచేసి, అరెస్టు చేసిన 150 మంది కార్మికులను విడుదల చేయాలని, జీతాల పోరాటాలకు కూడా, సమస్యను మధ్యవర్తిత్వానికి సమర్పించకుండా పోరాడు

జీవితావసర వస్తువుల ధరలు పెరిగి, జీతాలు పెంచాలని కార్మికవర్గమంతా పోరాడుతూంటే, కేంద్ర ప్రభుత్వ మంత్రులుకూడా అధికధరల కనుగుణ్యంగా జీతాలను పెంచాలని అంటూంటే ఇక్కడ సుంటూరు రైసుమిల్లు యజమానులు జీతాల పోరాటాన్ని అణచివేస్తామనటం, దానికి ఐ.ఎన్.టి.యు.సి అంగీకరించటం హేయంగా ఉంటున్నదన్నారు

సుంటూరు రైసుమిల్లు కార్మికుల పోరాటాన్ని ఆంధ్రలోని ప్రజా సంఘాలన్నీ బలపరచాలని కోరారు

జీతాలు పెంచాలి

కేరళలో జరుగుతున్న ఆందోళన కనుగుణంగా రెండవ పేరామెడికల్ పే కమిషన్ నిర్ణయాలు జేసేలోగా 25 వంతుల జీతం పెంచాలని కూడా పత్రికా ప్రకటనలో అన్నారు.

ప్రస్తుతం కొన్ని పరిశ్రమల్లో నియమిస్తున్న జీతాల బోర్డులు ఉపయోగకరమైనవి కావని, జీతాల నిర్ణయించే పద్ధతిని మొత్తం మార్చకుండా, అక్కడా ఇక్కడా అతకటం వల్ల ప్రయత్నం సరిగాదని అన్నారు

కాంగ్రెసుకు వోటువేయమని ఐ.ఎన్.టి.యు.సి చేసిన తీర్మానాన్ని పత్రికా ప్రకటనలో ప్రస్తావించగా, దీనినికూడా అంగీకరించలేమని ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిలదీసి పోరాడే అభ్యర్థులకే పార్టీకి వెంకిపాలనే వారికే తమ వోటేయ్యమని తమ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్మికులకు సలహా ఇస్తుందని చెప్పారు.

ఐ.ఎన్.టి.యు.సి పట్ల తమకు సుడ్డి వ్యతిరేకత లేదని, ఆ సంస్థలో కూడా ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేవారుకూడా వున్నారని, వారితో స్నేహ యూనియన్, కాంగ్రెసు సహకరిస్తుందని చెప్పారు.

సిద్ధాంత విషయాలలో అభిప్రాయ భేదాలున్నాయి కాబట్టి ఒకరు స్వతంత్రంగా

కరపత్రకర్తలు:
మద్దుకూరి చంద్రశేఖరరావు (అధ్యక్షుడు)
కాజగడ్డ రాజగోపాలరావు
ఏటూరు బలరామమూర్తి
ఎమిలీ, ప్రెంటర్ & పబ్లిషర్
కాజగడ్డ రాజగోపాలరావు
స్వతంత్ర అచ్చు ప్రింటర్స్-విజయవాడలో

వామపక్షాలతో ఎన్నికల ఒప్పందం

నిమ్నజాతి సమాఖ్య కార్యవర్గం తీర్మానం

అహమ్మదాబాద్, జనవరి 8

కాంగ్రెస్ వ్యతిరేక వామపక్ష పక్షాలు గుజరాత్‌లో ఎన్నికల ఒప్పందాలు చేసుకోవాలని అఖిలభారత నిమ్నజాతి సమాఖ్య కార్యవర్గం వామపక్ష రాష్ట్రీయాల అన్నింటికీ అభ్యర్థనలు పంపించారు.

హరిజనులకు రిజర్వుచేసిన అన్ని స్థానాలూ, కొన్ని జనరల్ స్థానాలూ కూడా సమాఖ్య పోటీకున్న అభ్యర్థులకు రిజర్వుచేయడానికి ఇలాంటి ఒప్పందం ప్రయోజనకారిగా గుర్తించారు తమ అభిప్రాయంలో పేర్కొన్నారు

నిమ్నజాతి సమాఖ్య కార్యవర్గం వారు మూడు రోజులుగా ఇక్కడ జరుపుకున్న సమావేశం నేడు ముగిసింది

తమ కాయితపరమైన చార్టర్ అంబేద్కర్ మరణం అనుమానాస్పద పరిస్థితులలో జరిగిందని అందువల్ల దానిమీద విచారణ జరిపించాలని కూడ ప్రభుత్వాన్ని అర్థించారు.

ఎన్నికలు అయిపోయిన తర్వాత చార్టర్ అంబేద్కర్ సూచన మేరకు విశాల ప్రాతిపదికపై భారతరిపబ్లికన్ పార్టీ నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ఇందుకు గాను దేశంలోని కాంగ్రెసు వ్యతిరేక వర్గాలతో ఒక సదస్సు జరపాలని నిర్ణయించారు.

ఎన్నికల ప్రణాళికా రచనకు ముగ్గురితో ఒక ఉపసంఘాన్ని నియమించారు.

లోగడ ప్రధాన కార్యదర్శిగా వున్న శ్రీ భోంద్రెకరే ఇప్పుడు అధ్యక్షులుగా ఎన్నిక అయ్యారు. శ్రీ హెచ్.డి. అతవలే ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.

కాపనపథలలో నిమ్న జాతులకు స్థానాల రిజర్వేషన్ని రద్దుచేయాలని పీఠ మహాసభ తీర్మానంలో కోరారు ఇందుకై న్యాయసంబంధమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, ఎన్నికల కమిషన్ని కోరారు

నిమ్నజాతులవారు ఒక్కుమ్మడిగా బౌద్ధమతంలో చేరుతున్నందున, ఈ రిజర్వేషన్లకు అర్థంలేకుండా పోయిందన్నారు. ఇప్పుడు నిమ్నజాతుల జనాభా చాలా తగ్గిపోయినందున, వారికి స్థానాల రిజర్వుచేయడం రాజ్యాంగ విరుద్ధంకూడా నన్నారు

పశ్చిమాసియాలో అమెరికా పథకాలపై నెహ్రూకు వివరణ

ఐసెన్‌హోవర్‌తో జరిగిన సమావేశంలో

లక్నో, జనవరి 8

"సోవియట్ ప్రవేశాన్ని నిరోధించడంకోసం" పశ్చిమాసియా రంగంలో తాము ప్రవేశించాలని అమెరికా చేస్తున్న ఆలోచనలను గురించి ఇటీవల ఐసెన్‌హోవర్ తనతో వాషింగ్టన్‌లో చర్చించినట్లు ప్రధాని నెహ్రూ నేడు కాంగ్రెసు కార్యవర్గానికి తెలియపరిచారని తెలుస్తోంది.

పశ్చిమ ఆసియా రంగంలో సోవియట్ ప్రవేశించడానికి వీలైన అవకాశం విడిచి పెట్టడం అమెరికాకు సుతరాము ఇష్టంలేదని ఐసెన్‌హోవర్ నెహ్రూతో చెప్పినట్టు తెలుస్తోంది అయితే నిర్దిష్టమైన పథకాన్ని గురించి వారిద్దరూ చర్చించారా అన్న విషయంమాత్రం తెలియడంలేదు

కొన్ని పశ్చిమాసియా దేశాల విధానాలను అమెరికా బలపరుస్తున్న విషయంమీద తన అభిప్రాయాన్ని ప్రధాని నెహ్రూ నిమ్నగ్నంగా చెప్పారని, అర్థమైంగా తెలుస్తుంది దేశాలకు పశ్చిమ దేశాలు చేసే సైనిక సహాయం అసహజమైనదనీ, దానివల్ల సహాయం పొందే దేశాలకు సైనిక భద్రత ఏర్పడ్డం అనుమానాస్పదమనీ ఐసెన్‌హోవర్‌కు చెప్పారని కూడ తెలుస్తోంది.

ఆసియాదేశాల అభివృద్ధే అమెరికా సహాయానికి లక్ష్యమని ఐసెన్‌హోవర్ నెహ్రూకు చెప్పారట

హైదరాబాద్, జనవరి 8

మహబూబ్‌నగర్ జిల్లా పెద్దపల్లిలో జరిగిన రైతు ప్రదర్శనం గురించి విచారణ నేటితో పూర్తి అయింది జనవరి 20 న శేషీ ప్రాంతంలో విచారణ నివేదిక కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని విచారణాధికారి జస్టిస్ త్రిలోక్‌లాల్ తెలియజేశారు.

ఐక్యసంఘటన నిర్మాణానికి కేరళ కమ్యూనిస్టుకమిటీకృషి

ప్ర.సో. పార్టీ వైఖరి ఎలా ఉన్నప్పటికీ సాగిపోవాలని తీర్మానం

అల్వేయీ, జనవరి 8

ఐక్యసంఘటన నిర్మాణంవల్ల కేరళ ప్రజాసోషలిస్టు పార్టీ వారి వైఖరి ఎలా వున్నప్పటికీ వామపక్షాలతోనూ, ప్రగతిశీలురైన వ్యక్తులతోనూ ఐక్యసంఘటన నిర్మాణానికి కమ్యూనిస్టుపార్టీ సాగిపోయేందుకు సిద్ధంగా వుండన కేరళ కమ్యూనిస్టుకమిటీవారు నేడు తీర్మానించారు.

అయితే అంతమాత్రాన ఎన్నికల ఒప్పందాలకూ, సర్దుబాట్లకూ ప్రజా సోషలిస్టుపార్టీలో సంప్రతింపులు ఇంతటితో ముగించి వేస్తామని అర్థంకాదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. కాని కేరళలో కాంగ్రెసేతర ప్రభుత్వ నిర్మాణంకోసం కాంగ్రెసు వ్యతిరేక సంయుక్త సంఘటనను ఏర్పరచే విషయంలో ప్రజా సోషలిస్టు పార్టీ తన వైఖరిని పునరాలోచించుకోవలసిందనీ కమ్యూనిస్టుపార్టీ నిరీక్షిస్తూ కూర్చోవడానికి మాత్రం తయారుగాలేదని స్పష్టం చేశారు.

వామపక్ష ఐక్య సంఘటనకూ ప్ర.సో. పార్టీకీ కాంగ్రెసు కూటమికోసం పోటీ ఏర్పడి కాంగ్రెసు గెలిచే అవకాశాలు లేర్పడి నిరాశాజనక పరిస్థితులలో జాతీయపక్షపార్టీలతోనూ, ప్రగతిశీలురైన వ్యక్తులతోనూ ఎన్నికల ఒప్పందాన్ని ఏర్పరచుకోవడానికి కమ్యూనిస్టుపార్టీ సిద్ధంగా వుందన్నారు

కేరళ కమ్యూనిస్టు సదస్సు రెండు రోజులుగా ఇక్కడ ఎన్నికల వ్యూహాన్ని గురించి చర్చలు జరిపి ఈ తీర్మానాన్ని చేసింది.

రేపూ ఎల్లుండీ అభ్యర్థుల నియామకం విషయంలోనూ, ఎన్నికల ప్రణాళిక విషయంలోను చర్చలు జరుపుతారు

అగ్రరాజ్య సమావేశానికి బ్రిటన్, ఫ్రాన్సుల తిరస్కృతి

లండన్, జనవరి 8

నిరాయుధీకరణ సమస్యను చర్చించడానికి అగ్రరాజ్య శిఖర సమావేశం కావాలని సోవియట్ ప్రధాని బుల్గానిన్ చేసిన సూచనను అమెరికాతో పాటు నేడు బ్రిటన్, ఫ్రాన్సులు కూడా తిరస్కరించాయి

సమయం 17 న సోవియట్ ప్రధాని బుల్గానిన్ నిరాయుధీకరణ చర్చలకు కావలసిన పెద్దరాజ్యాలూ, ఇండియా కలిసి పాల్గొనడం అవసరమని ప్రతిపాదించారు,

మీరు చెప్పినట్లుగా అగ్రరాజ్యాల చర్చలకలన ఫలితం వుండదని నేడు బ్రిటన్ ప్రధాని ఈడెన్ ఆ ప్రతిపాదనకు సమాధానం ఇచ్చారు

ఉత్తర అట్లాంటిక్ కూటమి కౌన్సిల్ సమావేశం ముగిశాక ఫ్రాన్సు, అమెరికాలుకూడా ఇదే విధమయిన సమాధానా లిచ్చినట్లు చెప్పబడుతూంది

ఇలుకంటి సమావేశానికిది సమయం కాదని ఫ్రెంచి ప్రధాని బ్రాకారట

ఈజిప్ట్ చర్యపై బ్రిటిష్ ప్రభుత్వం ఆలోచనలు

లండన్, జనవరి 8

ఆంగ్లో - ఈజిప్షియన్ సంధిని ఈజిప్ట్ రద్దుచేసిన సమస్యను నేడు బ్రిటిష్ మంత్రివర్గం చర్చించింది

అరబ్బులేళ్ల మీదగాని, టర్కీ మీదగాని బలుపుటేశం దాడిచేస్తే నాటో లోని సభ్యుల్ని సహాయానికి బ్రిటన్ తమ సేనలను పంపుటకు ఆ ఒప్పందంలోవుంది. ఈజిప్ట్‌పై బ్రిటన్ చేసిన దాడితో ఆ ఒప్పందానికి విలువ పోయిందంటూ ఈజిప్ట్ ప్రకటించింది

బ్రిటిష్ మంత్రివర్గం నేటి సమావేశంలో ఇతర ప్రధాన సమస్యలమీద చర్చలు జరిపినట్లు తెలుస్తూంది

బ్రిటన్, ఫ్రెంచి సేనలను కూయెజ్ నుంచి తీసివేశాక పరిస్థితులలో కలిగిన మార్పులు

బ్రిటిష్ సైన్యోద్యోగి కెట్టెంట్ ఆంధోనీ మూర్‌హౌస్ మరణం

మధ్యప్రాచ్య పరిస్థితుల ఫలితంగా దేశంలో పెట్రోల్ రేషనింగ్ ప్రవేశపెట్టడం

వీటిని గురించికూడా వారు చర్చించారు.

ఐసెన్‌హోవరుకు జోర్డాన్ అసమ్మతి

మధ్యప్రాచ్య సమస్యలలో అమెరికా జోక్యప్రయత్నాలకు

అమ్మాన్, జనవరి 8

మధ్యప్రాచ్యంలో అమెరికా అవలంబిస్తూనంటున్న మారిన వైఖరికి జోర్డాన్ ప్రధాని సులేమాన్ నాబుల్సీ అసమ్మతి తెలిపారు. మధ్యప్రాచ్యంలో అవసరం అయితే అమెరికా తన సైన్యాలను వుపయోగించాలనే ప్రయత్నాలమీద జోర్డాన్ ప్రభుత్వాభిప్రాయాన్ని తెలియచేయటంతో పాటు ఆయన అమెరికా రాయబారితో చర్చించి, తమ అసమ్మతిని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు తెలిపారు.

అరబ్బు వ్యవహారాలలో జోక్యం కలిగించుకొని కొన్ని మధ్యప్రాచ్య సమస్యల పరిష్కారానికి సైన్యాల సహకారం వినియోగించాలనే అమెరికా ప్రయత్నాలకు జోర్డాన్ అసమ్మతి తెలిపింది

నిన్న రాత్రి జోర్డాన్ పార్లమెంటులో సభ్యులు అమెరికా ప్రభుత్వ ధోరణులను చాలా నిశితంగా విమర్శించారు

ఇరాక్‌లో స్వతంత్ర ప్రభుత్వ నిర్మాణం

కైరో, జనవరి 8

పది రోజులక్రితం కమాల్ ఎల్. జఫ్జీ నాయకత్వాన ఇరాక్‌లో స్వతంత్రప్రభుత్వాన్ని స్థాపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తమిజ్ పత్రిక ఎల్ జహారియా ప్రకటిస్తూంది

జఫ్జీ బాగ్దాద్‌లో ప్రస్తుతం కైదీగా వున్నాడు ఆయన విడుదల అయ్యే వరకూ మరొకరు ఆ స్థానాన్ని నిర్వహిస్తారు

స్వతంత్ర ఇరాక్ ప్రభుత్వం మధ్య ప్రాచ్య రాజ్యాలన్నింటిలో తన రాయబారాల్ని నిలుపుతుంది

ఇరాక్ -

బాగ్దాద్ ఒడంబడిక నుంచి ఇరాక్ ఉపసంహరణను ప్రకటిస్తాడు

బ్రిటన్‌తో దౌత్య సంబంధాలు రద్దుపరుస్తాడు

వైశాలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని గుర్తిస్తాడు

రష్యాతో సంబంధాలు పెట్టుకొంటాడు అని ఎల్ జంహూరియా ప్రకటించింది.

హంగరీలో విశ్రమ ప్రభుత్వ స్థాపనకు త్వరలోనే చర్చలు

బుడాపెస్టు, జనవరి 8

హంగరీ కమ్యూనిస్టుపార్టీ ఇతర రాజకీయ పార్టీలతో త్వరలో చర్చలు ప్రారంభించి, దేశంలో మిశ్రమ ప్రభుత్వ నిర్మాణానికి పూనుకొంటుంది.

ప్రస్తుతం వివిధ రంగాలలో నిష్ణులయిన వారు హంగరీని ఎగుమతి చేస్తున్న సమస్యల్ని, కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు ఆ పత్రిక ప్రకటించబడగానే రాజకీయపార్టీల మధ్య చర్చలు ప్రారంభం అవుతాయి

"సోషలిస్టు" లక్ష్యం

కాంగ్రెసు విధానావళిలో మార్పుకు ఆమోదం

లక్నో, జనవరి 8

కాంగ్రెసు లక్ష్యాన్ని నిర్వచించే నిబంధనావళిలో "సోషలిస్టు" అనే పదాన్ని చేర్చడానికి ప్రతిపాదించబడిన సవరణ నేడు నిమయాన్నుసరించి ఓటులో ఆమోదించబడింది

ఈ సవరణను శ్రీ యు.ఎన్. ఢేబార్ ప్రతిపాదించుతూ ఆ పదం మహాసభలో కాంగ్రెసు తన లక్ష్యంగా సోషలిజాన్ని స్వీకరించినదనీ, అందువలన దానిని నిబంధనావళిలో చేర్చవలసిన అవసరం కలిగిందనీ చెప్పారు

తీర్మానాన్ని శ్రీ బల్వంత్‌రాయ్ మెహతా బలపరుస్తూ మొట్టమొదట తన జాతీయ ఏకగ్రీవంగా ఆమోదించబడింది

ఆల్జీర్సు విప్లవ కారుల దాడులు

ఆల్జీర్సు, జనవరి 8

నిన్న రాత్రి ఆల్జీరియా విప్లవకారులు రైలుమార్గాన్ని ధ్వంసంచేసి ఒక రైలును పడగొట్టారనీ, దారి పొడవునా ఆయుధాలు యూరోపియన్లు మరణించారనీ ప్రకటించబడింది. మరో పదిమంది గాయపడ్డారు నేడు.

ఈ విధ్వంసం ఫలితంగా ఆల్జీర్సు - మొరాక్కల మధ్య రైళ్ళు నడవడంలేదు.

ఆల్జీర్సులో ఒక బస్సుయాత్ర నేడు విప్లవకారులు ఒక తేలికాంబు విసరేరు. అది ప్రేలి ముప్పయి మంది గాయపడ్డారు వారిలో పదిమంది ప్రమాదంలో వున్నారు.

లావోస్‌లో ఐక్యప్రభుత్వ నిర్మాణానికి నిర్ణయం

లావోస్, పాథెట్‌లావో నాయకుల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 8

లావోస్‌లోని రాజకీయ ప్రభుత్వ ప్రతినిధులూ, పాథెట్‌లావో విప్లవ సైన్య ప్రతినిధులూ కలిసి ఒక సంయుక్త ప్రకటన చేస్తూ జాతీయ ఐక్య ప్రభుత్వ సంస్థాపనకు నిశ్చయించారు.

ఈ విషయాన్ని లావోస్‌లోని అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం ఒక ప్రకటనలో తెలిపింది.

మాతన ప్రభుత్వంలో పాథెట్‌లావో ప్రతినిధులకు తగినంత ప్రాతినిధ్యాన్నిచ్చారు.

ఉభయులకూ అంగీకార యోగ్యమయిన కార్యక్రమంతో లావోస్‌ను ఒడుదుడుకులేని, ప్రజాతంత్ర యుతమైన, స్వతంత్ర వ్యవస్థగా చేయగలమని రెండు పక్షాలవారూ తమ సంయుక్త ప్రకటనలో చెప్పారు.

ఐక్య ప్రభుత్వం ఏర్పడగానే ఇప్పుడు పాథెట్‌లావోగా వ్యవహరించే ఫాంగ్ పాలీ, పాథెట్‌లావో విదేశాంగ వ్యవహారాల మంత్రి అయిన సైన్యాధ్యక్షుడూ ప్రభుత్వానికి రాజీనామా చేస్తారని ఆ ప్రకటన తెలుపుతూంది. తర్వాత పాథెట్‌లావోకు నిర్ణయాలావో జాన్సత్ అనే పేరుతో ఒక రాజకీయ పార్టీగా చట్టబద్ధంగా మారి చేస్తుంది.

ఈ విషయాలను తెలుపుతూ లావోస్ రాజకీయ ప్రభుత్వ ప్రధాని సువన్న రాజకుమారుడూ, పాథెట్‌లావో నాయకుడు పొఫనో కాంగ్ రాజకుమారుడు కలసి అంతర్జాతీయ పర్యవేక్షక సంఘ అధ్యక్షులకు డిసెంబరు 29 న తేదీన ఒక లేఖ వ్రాశారు పొఫనో కాంగ్ రాజకుమారుడు నవంబరు 7 న తేదీన లావోస్ రాజధాని వియంతియాన్‌లో జరిపిన పత్రికా సమావేశంలో ఉభయపక్షాల వారూ ఒకరికొకరు కాగా అర్థంచేసుకొన్నారనీ, సోదర భావంతో మాట్లాడినదనీ కూడ తమ లేఖలో పంచుకున్నారని తెలియజేశారు. లావోస్‌కు సంబంధించిన అన్నిరకాల సమస్యలమీద ఉభయపక్షాల వారి ముఖ్యాభిప్రాయాలు అంగీకారం కలిగించనివి ఇంకా మిగిలిన దానిమీదకూడా త్వరలోనే అంగీకారం కుదరగలదనీ వారా ప్రకటనలో తెలియపరచేరు.

కాశ్మీర్ పైదురాక్రమణకు తిరిగి పాకిస్తాన్ యత్నం

భద్రతాసమితికి చేసిన పిర్యాదు గురించి ఐ.రా.సలోని భారత ప్రతినిధి ఖండన

న్యూయార్క్, జనవరి 8

"కాశ్మీర్‌నుదౌర్జన్యంతో వశపరచుకోవాలని పాకిస్తాన్ రెండవసారి యత్నిస్తోంది యివ్వడీ సమస్యపై తిరిగి పిర్యాదు చేయడంలోగల అంత రార్థమేదనని ఐ.రా.సలోని భారత ప్రతినిధివర్గంవారు తెలియజేస్తున్నారు.

పాకిస్తాన్ చేసిన ఆరోపణలన్నింటికీ భారతదేశం తగు విధంగా జవాబు చెప్పగలదని వీరు అన్నారు.

"మొట్ట మొదటిసారి 1947 లో పాకిస్తాన్ కాశ్మీర్‌పై దురాక్రమణ జరిపింది. అప్పుడు నియమించిన ఐ.రా.స కమిషన్, పాకిస్తాన్ అంతర్జాతీయ న్యాయాన్ని ఉల్లంఘించిందని తెలిపింది

ఐ.రా.స ఈ విషయమై చేసిన తీర్మానంలో పాకిస్తాన్ సైన్యాలను వెనక్కు మరలించాలని ఆదేశించింది అప్పుడే అక్కడ జనమత్య నిర్ధారణ తీసుకోబడవలుతుందని కూడా స్పష్టం చేసింది

పాకిస్తాన్ ఇంతవరకు కాశ్మీర్ భూభాగంనుండి తన సేనలను ఉపసంహరించలేదు పైపెచ్చు ఆజాద్ కాశ్మీర్ పేరుతో పెద్దఎత్తున సైన్యాలను సన్నద్ధపరచింది ఇప్పుడు తిరిగి భద్రతాసమితిలో పిర్యాదుచేస్తే తిరిగి దురాక్రమణకు పాకిస్తాన్ సన్నద్ధ మవుతున్నట్లు కనుపిస్తోంది" అని భారత ప్రతినిధివర్గంవారు స్పష్టం చేశారు

కాశ్మీర్ సమస్యపై సోవియట్ వైఖరి

ఏమీమారలేదని ఐ.రా.సలో సోవియట్ ప్రతినిధి వివరణ

ఐ.రా.స, జనవరి 8

సోవియట్ నాయకులు బుల్గానిన్, క్రుశ్చేవ్ లు భారతదేశం పర్యటనలో కాశ్మీర్‌గురించి ఏమిచెప్పారో ఇప్పటికీ సోవియట్ అభిప్రాయం అదేనని ఐ.రా.స లోని సోవియట్ ప్రతినిధి జే దిక్కత్ తెలియజేశారు

ఈ సమస్యపై నిన్న పాకిస్తాన్ చేసిన ఫిర్యాదుగురించి మీఅభిప్రాయం ఏమిటని అడిగితే సైద్ధాంతికంగా జవాబు యిచ్చారు

లండన్ రేవు కార్మికుల సమ్మె

లండన్, జనవరి 8

గత శనివారమంచీ సమ్మె చేస్తున్న లండన్ రేవు కార్మికులు ఇంకా సమ్మెను కొనసాగించడానికే నిశ్చయించారు.

వేతనాల పెంపుదలకు ఇచ్చే కూలి విషయమై తగాదాతప్పి పనివారు సమ్మె చేస్తున్నారు. సమ్మెలో ఒడుదుడుకు తలెత్తినట్లుగా పింది కార్మికులు పనిలోకి వెళ్ళేలను కొన్నారు వారి మరల ఆ నిర్ణయాన్ని మానుకొన్నారు

ఈ సమ్మెకలన లండన్ రేవులో 30 పీడలలో పని నిలిచిపోయింది.

చిన్న పెద్ద పార్సెల్సు సరసమైన రేట్లతో
బొంబాయి - విజయవాడ
లకు తీసుకొనబడును
విజయవాడ - హైదరాబాదు - బొంబాయి
మధ్య నిత్యము పార్సెల్ పార్సెలు సర్వీసు నడుపబడుచున్నది
న్యూ యిండియా ఫ్రెయిట్ కారియర్స్,
హెడ్ ఆఫీసు: 7o2 బి, సుల్తాన్ బజార్, హైదరాబాదు, ఫోన్ 4478 & 4801
బొంబాయి బ్రాంచి: శివ అంతస్తు, గయాబిల్డింగ్స్, మస్జిద్ బందర్ రోడ్, బొంబాయి, ఫోన్: 88120 & 20277.
సికింద్రాబాదు బ్రాంచి: మహంకాళి వీధి, సికింద్రాబాదు, ఫోన్ 8225
విజయవాడ బ్రాంచి: తారాపేట, విజయవాడ, ఫోన్: 220 ఏ పి.
A A

వ్యవసాయ కూలీల అభ్యున్నతికి చర్యలు

ఎన్నికల ప్రణాళికలో వర్కింగ్ కమిటీచే సవరణ ప్రతిపాదన

లక్నో కాయితపరమైన, జనవరి 8

భూమిలేని వ్యవసాయకూలీల ఆర్థిక, సాంఘిక పరిస్థితులను మెరుగు పరచడానికి కాంగ్రెసుపార్టీ శక్తివంతమైన చర్యలను తీసుకోగలదని నేడు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ కాగ్రాసం చేసింది.

ఇందుకుగాను ఎన్నికల ప్రణాళికలో ఒకభాగం చేర్చడానికి వర్కింగ్ కమిటీ అధికార సవరణ నొకదానిని నేడు ప్రతిపాదించింది

ప్రణాళికలో చేర్చబోయే ఈ అత్యవసరాలో ఇలా వుంది

మన దేశ గ్రామీణ జనాభాలో భూమిలేని వ్యవసాయ కూలీలు ఒక ముఖ్యమైన భాగంగావున్నారు. అందువలన వారి ఆర్థిక, సాంఘిక పరిస్థితి మెరుగు పరచడానికి శక్తివంతమైన చర్యలు తీసుకోవలసివుంది వారికుపాధులను కల్పించడానికి, కనీసవేతనాలను నిర్ణయించడానికి, గృహవసతిని ఏర్పరచడానికి, ఉచితంగా భూములు నివ్వడానికి అవసరమైన చర్యలను తీసుకోవాలి.

ప్రణాళికలో ఈ సవరణను చేర్చడానికి నేడు వర్కింగ్ కమిటీ తరపు ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా విషయ నిర్ణయ సభలో ప్రతిపాదించారు

ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు

కాశీల అధిపతులకు అధికారం

హైదరాబాద్, జనవరి 8

ఎ.టి.ఓ లపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే విషయంలో ఆయా శాఖల అధిపతులకు అధికారం ఇస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. క్రమశిక్షణ కమిటీలకు బదులు ఈ పనులకోసం ఇలా ఉత్తర్వు జేశారు. ఇకమీదట క్రిమినల్ గజెటెడ్ ఉద్యోగుల వ్యవహారాలు మాత్రమే చూస్తుందట

దేశవళనగపట్నాల మొత్తం కొనగోలు మీద రూ పాయికి కానీ పన్ను వుంటుంది.

ఈపన్ను అక్కల్ల ప్రభుత్వానికి రు లక్షల ఆదాయం కల్గుతుంది.

అమెరికా జోక్యప్రయత్నాలకు బ్రిటన్ అభ్యంతరం

లండన్, జనవరి 8

మధ్యప్రాచ్యంలో అమెరికా అవలంబిస్తున్న మారిన వైఖరి పట్ల బ్రిటన్ తన అభ్యంతరాలను వ్యక్తపరచింది

మధ్యప్రాచ్యంలో అమెరికా తన సైన్యాలను వుపయోగించాలనే ప్రయత్నాలమీద బ్రిటన్ ప్రభుత్వాభిప్రాయాన్ని తెలియచేయటంతో పాటు ఆయన అమెరికా రాయబారితో చర్చించి, తమ అసమ్మతిని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు తెలిపారు.

అరబ్బు వ్యవహారాలలో జోక్యం కలిగించుకొని కొన్ని మధ్యప్రాచ్య సమస్యల పరిష్కారానికి సైన్యాల సహకారం వినియోగించాలనే అమెరికా ప్రయత్నాలకు బ్రిటన్ అసమ్మతి తెలిపింది

నిన్న రాత్రి బ్రిటన్ పార్లమెంటులో సభ్యులు అమెరికా ప్రభుత్వ ధోరణులను చాలా నిశితంగా విమర్శించారు